వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శనివారం, అక్టోబర్ 7, 2023,

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


# ఈసారి ఎంపీగా పోటీ చేస్తా: జనారెడ్డి



లోక్ సభ ఎన్నికల్లోనే తాను పోటీ చేయనున్నట్లు మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీగా పోటీ చేసి పార్లమెంట్‌లో అడుగుపెడతానని స్పష్టం చేశారు. అసెంబ్లీలో తన కుటుంబంలోని వ్యక్తులు పోటీ చేస్తారని క్లారిటీ ఇచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్నారన్నారు. సర్వేలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పార్టీ హైకమాండ్ పరిశీలించి టిక్కెట్లు కేటాయిస్తుందని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. ఇక తెలంగాణలో కాంగ్రెస్ గెలిపించడానికి ఐక్యవేదిక అవసరమని ఖర్గేకు సూచించానని వెల్లడించారు. పార్టీ నేతలు, ఇతర సంఘాలన్నింటిని కలుపుకొని వెళ్లాలని వివరించానన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ఈ ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని ఆయన కోరారు.



# అమ్మలా.. కమ్మగా..

## ముఖ్యమంత్రి అల్పాహార పథకం.. సర్కారు బడుల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్

## 1-10 తరగతుల విద్యార్థులకు ప్రతి రోజు అల్పాహారం

## రావిర్యాలలో మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి..

## వెస్ట్‌మారేడ్‌పల్లి హైస్కూల్‌లో ప్రారంభించిన మంత్రి కేటీఆర్

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చింది. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఎన్నో గొప్ప సంస్కరణలు అమలయ్యాయి. ఇప్పుడు మరో మానవీయ పథకానికి తెలంగాణ సర్కారు శ్రీకారం చుట్టింది. చక్కని చదువు కోసం ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చింది. రావిర్యాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, వెస్ట్‌మారేడ్‌పల్లి హైస్కూల్‌లో మంత్రి కేటీఆర్, మేడిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి మల్లారెడ్డి, అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, అమీర్‌పేట్ డీకేరోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో మంత్రులు తలసాని, మహమూద్ అలీ ఈ పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న మంత్రి కేటీఆర్.. హైదరాబాద్ జిల్లాలో 1,46,086 మంది విద్యార్థులతో సహా జీహెచ్‌ఎంసీ పరిధిలో 2,38,808 మంది విద్యార్థులకు 'సీఎం బ్రేక్‌ఫాస్ట్‌తో ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, ముఠాగోపాల్, గాంధీ, కృష్ణారావు, వివేకానంద్, బేతి సుభాష్‌రెడ్డి తమ నియోజకవర్గాల్లో అల్పాహార పథకాన్ని ప్రారంభించారు.

బలవర్ధకమైన అల్పాహారంతో భావితరాలు ఆరోగ్యంగా ఉండాలని, బంగారు తెలంగాణలో పౌష్టికాహార లోపం ఆనవాళ్లను నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ఈ పథకానికి శ్రీకారం చుట్టామని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థుల కోసం వెస్ట్ మారేడ్‌పల్లిలోని మునగ రామ్మోహన్‌రావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి అల్పాహార (సీఎం బ్రేక్‌ఫాస్ట్) పథకం కార్యక్రమాన్ని కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ విద్యార్థులకు వడ్డించడంతో పాటు వారితో కూర్చొని మాట్లాడుతూ అల్పాహారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ జిల్లాలోని 868 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో లక్షా 46వేల 86మంది విద్యార్థులకు, జీహెచ్‌ఎంసీ పరిధిలో అయితే 1314 పాఠశాలల్లో 2లక్షల 38వేల 808 మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనున్నట్లు వివరించారు. తమిళనాడులో 1 నుంచి 5వరకు మాత్రమే కల్పిస్తున్నారని, కానీ ఇక్కడ మన సీఎం 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. బంగారు తెలంగాణలో భావితరాలు పౌష్టికంగా ఉండాలనే ఉద్దేశంతో

- మిగతా 2వ పేజీలో

# కేసీఆర్‌కు క్షుద్రపూజలు వచ్చు.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భయం పట్టుకుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యాలు చేశారు. ఘట్కేసర్ వీబీఐటీలో శుక్రవారం నిర్వహించిన స్టేట్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారని, పార్టీ శ్రేణులు నైరాశ్యంలో ఉండటం సరికాదని సూచనలు చేశారు. ప్రతి ఒక్క కార్యకర్తలో ప్రధాని మోడీ ఆవహించాలని వ్యాఖ్యానించారు. టిక్కెట్లు వచ్చినా.. రాకున్నా బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పోరాడాలని కోరారు. పొరపాటున కేసీఆర్ మళ్లీ సీఎం అయితే తెలంగాణ మరో శ్రీలంకలా మారే ప్రమాదముందని హెచ్చరించారు. దారుస్సలాం ముందు దేహీ అని బెదిరించే దుస్థితి ఏర్పడుతుందన్నారు. కేసీఆర్‌కు హిందువుల దమ్మేంటో చూపించాలని సంజయ్ పిలుపునిచ్చారు. మహమూద్ అలీ హోంమంత్రిగా ఉండటానికి అనర్హుడని, సిగ్గు లేకుండా పోలీస్ చెంప పగులగొడతాడా? అని విమర్శించారు. కాంగ్రెస్ ఢిల్లీలో కాదు కదా గల్లీలో కూడా లేదని ఎద్దేవాచేశారు. ఒక సెక్షన్ మీడియా కాంగ్రెస్ గ్రాఫ్ పెంచేందుకు ప్రయత్నిస్తోందని, బీజేపీని దెబ్బతీసేందుకు కేసీఆరే కాంగ్రెస్ గ్రాఫ్‌ను పెంచే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కనబడటం లేదని టెన్షన్ పడుతున్నారని, కానీ ఆయన చుక్క ముక్క వేసుకుని ఎంజాయ్ చేస్తున్నాడని బండి అన్నారు. కేసీఆర్ సడ్డకుడి కొడుకును ఇంటికి రానీయడం లేదని, కేసీఆర్ కుటుంబంలో లొల్లి మొదలైందని, కుటుంబ పాలనతో దేశానికి ఎంత నష్టం జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. మోడీ చెప్పింది అక్షరాల నిజమని, కేసీఆర్ బట్టేబాజ్ మాటలు మాట్లాడుతాడని మండిపడ్డారు. కొడుకు సీఎం చేయాలనుకున్నడు. హరీష్ రావు అలిగాడని, కవిత ఇంట్లోనే మకాం వేయడంతో సీఎంను చేసే నిర్ణయాన్ని కేసీఆర్ వాయిదా వేశారన్నారు. సీఎం బయటకు రాక నెలరోజులైందని, ఇతరుల నాశనాన్ని కోరుకునే వ్యక్తి అని, అందుకే క్షుద్ర పూజలు చేస్తాడని బండి పేర్కొన్నారు. అందుకే అవన్నీ తిరిగి ఆయనకే తగిలాయని, పేదల పాపం ఊరికే పోదని బండి హెచ్చరించారు.

# నోరు తెచ్చిన తంటా.. ఎన్నికల వేళ మంత్రి కేటీఆర్‌పై ఫిర్యాదు



**హైదరాబాద్:** మంత్రి కేటీఆర్‌పై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ ఫైర్ అయింది. అక్టోబర్ 5న వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో జరిగిన బహిరంగ సభలలో ప్రతిపక్ష నాయకులను మంత్రి కేటీఆర్ విమర్శిస్తూ తమ పోటీ మరుగుజ్జులతో కాదంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ సీరియస్ అయింది. వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని వికలాంగుల హక్కుల కమిషనర్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు వెంకట్, కార్యదర్శి అడివయ్య మాట్లాడుతూ వికలాంగుల మనోభావాలు దెబ్బతినే విధంగా మంత్రి కేటీఆర్ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మంత్రి మాటలు 2016 ఆర్‌పీడబ్ల్యూడీ ( వికలాంగుల హక్కుల) చట్టం సెక్షన్ 92(ఏ) ప్రకారం నేరమని వెల్లడించారు. మంత్రి స్థాయిలో ఉండి వికలాంగులకు రక్షణ కల్పించాల్సిన వ్యక్తి వికలాంగులను బహిరంగంగా అవమానపరుస్తూ మాట్లాడటం సరైంది కాదన్నారు. గతంలో కూడా ఓ టీవీ ఛానెల్ చర్చా కర్యక్రమంలో మరుగుజ్జులంటూ మాట్లాడారని గుర్తుచేశారు. వెంటనే మంత్రి కేటీఆర్ మాట్లాడిన మాటలను సుమోటాగా స్వీకరించి కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అహంకార పూరితంగా మాట్లాడుతున్న కేటీఆర్ పర్యటనలను జిల్లాలో వికలాంగులంతా అడ్డు కావాలని పిలుపునిచ్చారు.

# 12 సీట్లు కావాలని ఆ సామాజికవర్గ నేతలు డిమాండ్.. రేవంత్ రియాక్షన్ ఇదే!



**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి టికెట్ల పీఠముడి తెలంగాణ కాంగ్రెస్ లో ఇంకా వీడటం లేదు. అభ్యర్థుల జాబితాపై స్క్రీనింగ్ కమిటీ ఇచ్చిన జాబితా ఆ పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ వరకు చేరింది. అయినా ఇంకా టికెట్ల పంచాయతీ కొలిక్కి రాకపోగా రోజుకో కొత్త డిమాండ్ హస్తం పార్టీలో ఆసక్తిగా మారుతోంది. ఓ వైపు తమకు తగినన్ని టికెట్లు ఇవ్వాల్సిందే అని బీసీ నేతలు పట్టుబడుతున్న వేళ.. కమ్మ నేతలూ తమకు 10 నుంచి 12 టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. శుక్రవారం రేణుకా చౌదరి నేతృత్వంలో కమ్మ నేతలు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిశారు. అయితే కాంగ్రెస్‌కు

- మిగతా 2వ పేజీలో

# పార్టీ మార్పు వార్తలపై స్పందించిన కోమటిరెడ్డి



**హైదరాబాద్:** బీజేపీ పార్టీ అవకాశమిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తామని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ ఘట్కేసర్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ఆయన పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. పార్టీ మార్పు అనేది ప్రచారమే నన్నారు. తుదిశ్వాస వరకు బీజేపీలోనే ఉంటానని వెల్లడించారు. కావాలని, పనిగట్టుకొని కొంతమంది ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ ఎక్కడ పోటీచేయమంటే అక్కడ చేస్తానని, ఏ బాధ్యత అప్పగించినా పనిచేస్తానని అన్నారు.

# ఏ పార్టీకీ 60 సీట్లు రావు

## భాజపా అధికారంలోకి వచ్చే అవకాశాలు

## సమన్వయంతో ముందుకెళ్లాలి

## పార్టీ శ్రేణులకు బి.ఎల్.సంతోష్ దిశానిర్దేశం



**హైదరాబాద్:** తెలంగాణలో భాజపా అధికారంలోకి వచ్చే అవకాశాలు బాగా ఉన్నాయని.. పార్టీ శ్రేణు లంతా కలసికట్టుగా ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని భాజపా ముఖ్యనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్.సంతోష్ కోరారు. సర్వేల ప్రకారం రాష్ట్రంలో ఈసారి ఏ పార్టీకీ 60 సీట్లు వచ్చే అవకాశం లేద న్నారు. అధికారంలో వచ్చేందుకు భాజపాకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీలో అంతర్గత విభేదాలు వీడి.. సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలకు రెండు వేల మంది పార్టీ టికెట్లు ఆశిస్తున్నారని తెలిపారు. స్థానికంగా బలం ఉన్న నేతలకే పార్టీ టికెట్లు దక్కు తాయన్నారు. ఎన్నికల్లోపు కీలకమైన 43 సభలు నిర్వహించాలని నిర్ణయించామ న్నారు. పశ్చిమబెంగాల్, తెలంగాణ ముఖ్యమంత్రు లిద్దరూ ఒకేలా వ్యవహరిస్తున్నారని అన్నారు.

### కేసీఆర్ సర్కారుపై విసిగిపోయిన ప్రజలు: బండి సంజయ్

కేసీఆర్ సర్కార్‌పై విసిగిపోయిన ప్రజలు ఎప్పుడెప్పుడు ఓడించి.. భాజపాకు ఓటేద్దామా అని ఎదురు చూస్తున్నారని

- మిగతా 2వ పేజీలో

## ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు తేదీ ఖారారు..!

# ఆ రోజే అనౌన్స్‌మెంట్

**హైదరాబాద్:** తెలంగాణలో ఇప్పటికే ఎన్నిల వేడి మొదలైంది. పార్టీలన్నీ గెలుపు కోసం ప్రణాళికలు రూపొందించు కుంటున్నాయి. అభ్యర్థులను ఖరారు చేసుకోవడంతో పాటు ప్రచారాన్ని మొదలుపెట్టేం దుకు సిద్ధమవుతు న్నాయి. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడెప్పుడా వస్తుందా? అని పార్టీలతో పాటు ప్రజలు కూడా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే ఈసీ ఏర్పాటు మొదలుపెట్ట డం, తుది జాబితా విడుదల చేయడంతో ఏ క్షణమైనా షెడ్యూల్ రానుందని తెలుస్తోంది. అక్టోబర్ 8 నుంచి 10వ తేదీల మధ్య తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ కానుందని సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో కథ నాలు ప్రసారం అవుతు న్నాయి. షెడ్యూల్ విడుదల చేసిన తర్వాత కొద్దిరోజులకు నోటిఫికేషన్ విడుదల చేసి అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. డిసెంబర్ తొలివారంలో పోలింగ్ నిర్వహించను న్నారని, 10 నుంచి 15వ తేదీల మధ్య కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారని నేషనల్ మీడి యాలో వార్తలొస్తున్నాయి. ఒకే విడతలో తెలంగాణ ఎన్నికలు నిర్వహించేందుకు సీఈసీ ఏర్పాట్లు చేస్తోన్న ట్లు తెలుస్తోంది. తెలంగాణతో పాటు రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు కూడా ఒకేసారి షెడ్యూల్ విడుదల చేయనున్నారు. తెలం గాణ, మధ్యప్రదేశ్,



మిజోరం, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఒకే విడతలో ఎన్నికల పోలింగ్ ఉండనుంది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిం చాలని ఈసీ భావిస్తున్న ట్లు చెబుతున్నారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో సీఈసీ అధికారులు పర్యటించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఇటీవల తెలం గాణలో మూడు రోజుల పాటు ఈసీ బృందం పర్యటించింది. ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర అధికారు లు, డీజీపీ, సీఎస్‌తో భేటీ నిర్వహించారు. ఈ పర్యటన సందర్భంగా తుది ఓటర్ల జాబితాను కూడా విడుదల చేశారు. శుక్రవారం ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ఎన్నికల పరిశీలకులతో సీఈసీ సమావేశం నిర్వహి స్తుంది. షెడ్యూల్ విడుదల, పోలింగ్‌కు ఏర్పాట్లు, తదితర విషయాలపై చర్చించనున్నారు. ఈసీ వరుస భేటీలతో ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణంలోనైనా విడుదల కానుందని తెలుస్తోంది. షెడ్యూల్ విడుదల తర్వాత రాజకీయాలు మరింత రసవత్తరంగా మారనున్నాయి.






# లండన్‌లో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం.. ఎయిర్‌పోర్ట్‌లో సందడి

**హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లండన్‌లో ఘన స్వాగతం లభించింది. బీఆర్ఎస్ నేతలు, తెలంగాణ జాగృతి సభ్యులు ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ల చట్టంపై లండన్‌లో నిర్వహిస్తున్న సదస్సులో పాల్గొనేందుకు కవిత అక్కడికి వెళ్లారు. బ్రిడ్జ్ ఇండియా అనే సంస్థ ఈ సదస్సును నిర్వహిస్తోంది. మహిళా రిజర్వేషన్ల కోసం కవిత పోరాటం చేయడం, ఢిల్లీ వేదికగా ఆందోళనలు చేయడంతో ఆమెను ఈ సదస్సుకు ఆహ్వానించారు. ఈ క్రమంలో సదస్సులో పాల్గొనేందుకు లండన్‌కు కవిత వెళ్లారు. ఇవాళ లండన్‌లోని సెంట్రల్ హాల్‌లో నిర్వహిస్తున్న సదస్సులో కవిత పాల్గొని ప్రసగించనున్నారు. మహిళా రిజర్వేషన్ల ఆవశ్యకత, ప్రజాస్వామ్య ప్రక్రియలో మహళల భాగస్వామ్యం గురించి కవిత మాట్లాడనున్నారు.

# షాక్.. పార్టీకి మరో ఎమ్మెల్యే రాజీనామా



**హైదరాబాద్:** బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రేఖానాయక్ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం మీడియా సమావేశంలో కన్నీరు పెట్టి మరీ అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో మహిళలకు విలువ లేదని ఆవేదన చెందారు. ఈసారి ఒంటరిగా పోటీచేసి బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు బుద్ధి చెప్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖానాపూర్ గడ్డ.. రేఖానాయక్ అడ్డ అని ప్రకటించారు. ఇక్కడ మరో నేత గెలిచే అవకాశం లేదని, ఎలా గెలుస్తారో తానూ చూస్తానని షాకింగ్ కామెంట్స్ చేశారు. కాగా, బీఆర్ఎస్ ఖానాపూర్ టికెట్ ఆశించిన ఆమెకు పార్టీ అధిష్టానం అనూహ్య షాకిచ్చింది. ఖానాపూర్ టికెట్‌ను మంత్రి కేటీఆర్ బాల్య మిత్రుడైన జాన్సన్ నాయక్‌కు ఖరారు చేసింది. దీంతో గతకొంతకాలంగా అసహనంతో ఉన్న ఆమె చేసేదేం లేక పార్టీకి ఇవాళ రాజీనామా చేశారు.

# 12 సీట్లు కావాలని ఆ సామాజికవర్గ నేతలు డిమాండ్.. రేవంత్ రియాక్షన్ ఇదే!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ కమ్మవారి రాజకీయ ఐక్య వేదిక మద్దతు పలకడం విషయాన్ని మరింత రక్తికట్టిస్తోంది.

**30 స్థానాల్లో మేమే డిసిషన్ మేకర్స్:** రాష్ట్రవ్యాప్తంగా 30 స్థానాల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేసే సత్తా తమకు ఉందని మరో 10 నియోజకవర్గాల్లోనూ తమ సామాజిక వర్గం బలంగా ఉందని కమ్మ నేతలు కాంగ్రెస్ పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. కమ్మవారికి గతంలోనూ సరైన ప్రాధాన్యత దక్కలేదని అందువల్ల ఈసారి తప్పకుండా తగినన్ని సీట్లు కేటాయించి న్యాయం చేయాలని లెక్కలతో అధిష్టానానికి వివరించారు. శేరిలింగపల్లి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఖమ్మం, మల్కాజ్ గిరి, కొత్తగూడెం, జూబ్లిహిల్స్, కోదాడ, పాలేరు, ఉప్పల్, రాజేంద్ర నగర్, కూకట్ పల్లి, పటాన్ చెరు, బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో కమ్మ సామాజిక వర్గం బలంగా ఉందని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. పినపాక, సత్తుపల్లి, మధిర, అశ్వరావుపేట, ఇల్లందు, వైరా, భద్రాచలం, ములుగు రిజర్వుడ్ స్థానాల్లోనూ తాము బలంగా ఉన్నామని, ఇక జనరల్ స్థానాలైన నాగార్జున సాగర్, మిర్యాల గూడ, హుజూర్ నగర్, సూర్యాపేట, ఖైరతాబాద్, సనత్ నగర్, మేడ్చల్ లో గెలుపు ఓటములు ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఉన్నామని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లారు. వీటితో పాటు మరో 10 స్థానాల్లో తాము బలంగా ఉన్నట్లు వివరించారు.

**ఇవ్వదగిన చోట్ల టికెట్లు ఇస్తాం: రేవంత్ రెడ్డి**

కమ్మ నేతల డిమాండ్ పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. టికెట్ల కేటాయింపులో సముచిత స్థానం కల్పించాలని వివిధ సామాజిక వర్గాల నేతలు కోరుతున్న మాట వాస్తవమేనని కమ్మ నేతల రిప్రజెంటేషన్ విషయం తమ పార్టీ పెద్దలు తనకు చెప్పినట్లు తెలిపారు. ఇటీవల ఓబీసీ నేతలు కూడా తమకు టికెట్లు ఇవ్వాలని కోరారని అందరి విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని టికెట్లు ఇవ్వగలిగిన చోట్ల టికెట్లు ఇస్తాం, కుదరని పక్షంలో ప్రత్యామ్నాయంగా ఇవ్వాల్సిన నామినేటెడ్ పోస్టులు ఇచ్చి అన్ని సమాజిక వర్గాలకు తగిన న్యాయం చేస్తామన్నారు.

# సీతక్కకు సచివాలయం వద్ద చేదు అనుభవం



**ఖైరతాబాద్:** రాష్ట్ర సచివాలయం వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కకు చేదు అనుభవం ఎదురైంది. తన నియోజకవర్గంలో సమస్యల విషయమై సచివాలయంలో అధికారులను కలిసేందుకు వచ్చిన ఆమెను పోలీసులు వాహనంతో లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దాంతో ఆమె అసహనం వ్యక్తంచేస్తూ కాసేపు అక్కడే నిల్చున్నారు. తర్వాత వాహనాన్ని గేటు ముందే నిలిపి నడుచుకుంటూ సచివాలయంలోనికి వెళ్లారు. బయటకు వచ్చాక సీతక్క మీడియాతో మాట్లాడుతూ... "ప్రజల కోసం ప్రజాధనంతో నిర్మించిన సచివాలయంలోకి ఎమ్మెల్యేలకే అనుమతి లేకుంటే ఎలా? అనుమతి లేదనడం పొరపాటు. నేను తీవ్రంగా ఖండిస్తున్నా. వివిధ విభాగాల్లోని అధికారులకు, పీఎస్‌లకు వినతిపత్రాలు ఇచ్చి వచ్చా. పోలీసులు వారి ఉద్యోగరీత్యా పని చేస్తున్నారేమో కానీ, వారికి ఇలాంటి ఆదేశాలను ఎందుకు ఇస్తున్నారు. ఇది సచివాలయమా, సొంత భవనమా? ప్రతిపక్షాలు, ప్రశ్నించే గొంతుకలు రావొద్దని బోర్డు పెట్టండి" అని వ్యాఖ్యానించారు..

# తెలంగాణకు 35 టీఎంసీలు.. ఏపీకి 45 టీఎంసీలు

**హైదరాబాద్:** కృష్ణా నదిపై ప్రధాన జలాశయాలు శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల నుంచి తెలంగాణకు 35 టీఎంసీలు, ఏపీకి 45 టీఎంసీలను కేటాయించాలని కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో బోర్డు ప్రధాన కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది. బోర్డు ఛైర్మన్ శివ్‌నందన్‌కుమార్, కన్వీనర్ డీఎం రాయిపురే, తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్సీ సి.మురళీధర్, ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ ఈఎన్సీ సి.నారాయణరెడ్డి హాజరయ్యారు. శ్రీశైలం నుంచి ఏపీకి 30 టీఎంసీలు, సాగర్ నుంచి 15 టీఎంసీలు కేటాయించగా, తెలంగాణకు 35 టీఎంసీలను కేటాయించారు.



# అమ్మలా.. కమ్మగా..

ఈ పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. వివిధ పనులు చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రులు, రోజువారి కష్టపడే కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు.

**తినండి.. ఎలా ఉన్నదో చెప్పండి**

తాను విద్యార్థులతో అల్పాహారం చేస్తున్న సందర్భంలో ఒక విద్యార్థిని మీ తల్లిదండ్రులు ఏం చేస్తారని అడుగగా టైలరింగ్ చేస్తున్నారని చెప్పిందని, ఇటువంటి చిన్నారులకు మరింత ఉపయుక్తంగా ఉంటుందని వెల్లడించారు. అల్పాహారంపై ఫీడ్ బ్యాక్ తెలియజేయాలని టీచర్లను, విద్యార్థులను కోరారు. ఈ ప్రాంత ప్రజలు కూడా పరిశీలించి ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని చెప్పారు. నాణ్యతపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సూచించారు. ఉప్పల్‌లోని మన్న ట్రస్ట్ నిర్వాహకురాలు లీల జోసెఫ్ ఆధ్వర్యంలో రోజుకు 2లక్షల భోజనాలు సరఫరా చేస్తున్న నేపథ్యంలో ఆమెను అభినందించారు.

**అల్పాహారంలో ఇవీ..!**

శుక్రవారం అల్పాహారం ప్రారంభంలో భాగంగా.. ఇడ్లీ, సాంబార్, పూరి, ఆలుకుర్మా, ఉప్మా, చట్నీ, స్వీట్ కేసరి పదార్థాలను వడ్డించారు. వెస్ట్ మారేడ్‌పల్లి విద్యార్థులు 350 మందితో కలుపుకొని పరిసర ప్రాంత పాఠశాలల విద్యార్థులు సుమారు 800లకు పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, విద్యాశాఖ అధికారి రోహిణి, జోనల్ కమిషనర్ రవికిరణ్, అడిషనల్ కమిషనర్ స్నేహశబరిశ్ పాల్గొన్నారు.

# గ్రూప్-4 తుది కీ వెల్లడి

**పది ప్రశ్నల తొలగింపు**

**హైదరాబాద్:** రాష్ట్రంలో గ్రూప్-4 సర్వీసు ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన రాతపరీక్షల తుది కీని టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. పేపర్-1లో ఏడు ప్రశ్నలు, పేపర్-2లో మూడు ప్రశ్నలు కలిపి మొత్తం పది ప్రశ్నలు తొలగించింది. రెండు పేపర్లలో మొత్తం 13 ప్రశ్నల సమాధానాల్లో మార్పులు చేయగా, ఇందులో అయిదు ప్రశ్నలకు ఒకటి కన్నా ఎక్కువ సమాధానాలను సరైనవిగా పేర్కొంది. తుది కీని టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్లో ఉంచినట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలిపారు. ప్రాథమిక కీపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు ఆమోదించినట్లు పేర్కొన్నారు. దీనిపై తదుపరి అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో మొత్తం 8180 గ్రూప్-4 సర్వీసు ఉద్యోగాల కోసం 9.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా... దాదాపు 80 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.

**మాస్టర్ ప్రశ్నపత్రం ప్రకారం...**
**తొలగించిన ప్రశ్నల సంఖ్యలిలా...**

పేపర్-1 : 11, 21, 60, 73, 129, 132, 148. పేపర్-2 : 25, 40, 78

**జవాబుల ఆప్షన్లలో మార్పులు..**

పేపర్-1 : 19 (2 నుంచి 4కు మార్పు), 31 (2 నుంచి 1, 2, 3, 4), 40 (1 నుంచి 2), 50 (1 నుంచి 1, 2), 55 (2 నుంచి 2, 3), 64 (1 నుంచి 3), 128 (1 నుంచి 2), 139 (1 నుంచి 1, 4)

పేపర్-2 : 11 (2 నుంచి 2, 4), 18 (1 నుంచి 4), 33 (4 నుంచి 1), 94 (2 నుంచి 3), 96 (2 నుంచి 3)





# భారాస.. అవినీతి, లంచగొండి సమితి

**కేసీఆర్ ప్రభుత్వానికి శాశ్వతంగా సెలవు ఇవ్వాలి**
**కేంద్రం అభివృద్ధి.. కమలం జెండా ప్రతి ఇంటికీ చేరాలి**
**కాంగ్రెస్ నిర్వాకం వల్లే ప్రాంతీయ పార్టీల పుట్టుక**
**అవన్నీ కుటుంబ పార్టీలుగా మారిపోయాయి..**
**భాజపా రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జేపీ నడ్డా**

**హైదరాబాద్:** 'తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం.. అభివృద్ధి కోసం.. దేశాన్ని సుసంపన్నం చేసేందుకు కమలం జెండాను ఇంటింటికీ చేర్చి భాజపాను గెలిపించేందుకు కదన రంగానికి కదలాలి' అని పార్టీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా శ్రేణులకు పిలుపు ఇచ్చారు. తెలంగాణలో అవినీతి, కుటుంబ పార్టీ అయిన భారాస పాలనకు ఈ ఎన్నికల్లో ముగింపు పలకడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ అంటే అవినీతి, లంచగొండి (భ్రష్టాచార్, రిశ్వత్) సమితి అని ఆరోపించారు. ఘట్‌కేసర్‌లోని వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన భాజపా రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నడ్డా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. తెలంగాణలో పదో తరగతి ప్రశ్నపత్రాల నుంచి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీ వరకు భారాస ప్రభుత్వ నిర్వాకం బయటపడిందని విమర్శించారు. లీకేజీలతో 30 లక్షల మంది యువత ఆకాంక్షలను చిదిమేశారని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వానికి శాశ్వతంగా సెలవు ఇవ్వాలన్నారు.

***భాజపా ఒక్కటే జాతీయ పార్టీ..***

దేశంలో ఏకైక జాతీయ పార్టీ భాజపా మాత్రమేనని నడ్డా స్పష్టం చేశారు. ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలతో భాజపా పోరాడుతోందన్నారు. ప్రాంతీయ ఆకాంక్షలను విస్మరించిన కాంగ్రెస్.. ప్రాంతీయ పార్టీలు పుట్టుకువచ్చేందుకు కారణమైందన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, ఆర్జేడీ, జేఎంఎం, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ, శివసేన, భారాస, వైకాపా.. ఇలా అన్ని ప్రాంతీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా మారాయన్నారు. ఏపీలో వైఎస్సార్, జగన్‌రెడ్డి కుటుంబం, తెలంగాణలో కేసీఆర్, ఆయన కుమారుడు, కుమార్తె, మేనల్లుడు.. ఇలా కుటుంబాల అధీనంలోనే ఉన్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి గత తొమ్మిదేళ్లలో కేంద్రం రూ.9 లక్షల కోట్లు వ్యయం చేసిందన్నారు.

***భారాస, కాంగ్రెస్‌లకు ఓట్లడిగే హక్కు లేదు: కిషన్‌రెడ్డి***

సమావేశానికి అధ్యక్షత వహించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పర్యటన అనంతరం రాష్ట్రంలో భాజపా బలం పెరిగిందన్నారు. భారాస, కాంగ్రెస్‌లకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ సాధనలో మొదటిసారి 369 మంది, రెండో విడతలో 1200 మంది మరణాలకు కాంగ్రెస్ కారణమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక చేత్తో పింఛను డబ్బులిచ్చి మరో చేత్తో మద్యం అమ్మకాలతో లాక్కుంటుందోని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని వ్యూహాత్మంగా ఓటర్లుగా చేర్చి గెలిచేందుకు భారాస కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన ఏకైక పార్టీ ఎంఐఎం అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే భారాసలో చేరిపోతారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్.సంతోష్, రాష్ట్ర ఇన్‌ఛార్జులు తరుణ్ ఛుగ్, సునీల్‌బన్సల్, ఎన్నికల ఇన్‌ఛార్జి ప్రకాశ్ జావ్‌డేకర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ, జాతీయ ప్రధాన కార్యదర్శులు బండి సంజయ్, మురళీధర్‌రావు, పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్, ముఖ్యనేతలు ఇంద్రసేనారెడ్డి, అర్వింద్ మేనన్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జి.వివేక్, మర్రి శశిధర్‌రెడ్డి, పదాధికారులు, జిల్లా, అసెంబ్లీ సెగ్మెంట్ల బాధ్యులు సహా పలువురు పాల్గొన్నారు.

# ఏ పార్టీకీ 60 సీట్లు రావు

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్ అన్నారు. 'తొమ్మిదేళ్లలో భారాస వైఫల్యాలు' అనే అంశంపై రాజకీయ తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. ప్రజలు భాజపాపై నమ్మకంతో ఉన్నారని, అందరం పోరాడి కేసీఆర్ పాలనను గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి భాజపా కార్యకర్తలో మోదీ ఆవహించాలని.. ప్రతి ఒక్కరూ భాజపా గొంతుకగా మారాలని కోరారు.

**ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం**

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఈ సమావేశాలు నిర్వహించిట్లు భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తెలిపారు. కౌన్సిల్ సమావేశాల అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల కార్యాచరణపై జాతీయ, రాష్ట్ర నాయకులు మార్గనిర్దేశిం చేశారని చెప్పారు. భారాస ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలపై పోరాటం చేయాలని సూచించినట్లు తెలిపారు.

**విజయశాంతి, వివేక్, రాజగోపాల్‌రెడ్డి హాజరు**

కొందరు భాజపాను వీడి ఇతర పార్టీల్లో చేరతారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. పార్టీ ముఖ్యనేతలంతా కౌన్సిల్ సమావేశాలకు హాజరయ్యారు. ప్రధాని పర్యటనల్లో పాల్గొనలేకపోయిన మాజీ ఎంపీలు విజయశాంతి, జి.వివేక్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్నారు. వీరంతా భాజపా జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డాతో భేటీ అయ్యారు.

**భారాస వైఫల్యాలపై రాజకీయ తీర్మానం**

తొమ్మిదేళ్ల భారాస ప్రభుత్వ వైఫల్యాలపై రాజకీయ తీర్మానాన్ని బండి సంజయ్ ప్రవేశపెట్టగా చర్చించి ఆమోదించారు. '2014, 2018 ఎన్నికల నాటి హామీలను అమలు చేయడంలో భారాస ప్రభుత్వం విఫలమైంది. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్ని వర్గాలు కోరుకుంటున్నాయి. ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చేలా భాజపాను గెలిపించాలి' అని తీర్మానం చేశారు.

***కేంద్రానికి కృతజ్ఞతలతో..***

కౌన్సిల్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతూ మరో ఆరు తీర్మానాలు చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం తీసుకువచ్చినందుకు ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపే తీర్మానాన్ని డి.కె. అరుణ ప్రవేశపెట్టారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృతజ్ఞతగా ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు, పసుపుబోర్డు ఏర్పాటుకు కృతజ్ఞతలు తెలుపుతూ నిజామాబాద్ ఎంపీ డి.అర్వింద్, చంద్రయాన్ విజయవంతంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, జీ-20 సదస్సు విజయవంతంపై ఎమెల్సీ ఎ.వి.ఎన్.రెడ్డి, కృష్ణా జలాల వివాదాన్ని పరిష్కరించాలని ట్రైబ్యునల్‌ను ఆదేశించడంపై కృతజ్ఞతలు చెబుతూ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి తీర్మానాలు ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదించింది.

## 9కోట్ల 2లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు

# ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : 124వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా ఈ రోజు ఎమ్మెల్యే కే పి వివేకానంద్ ముఖ్య అతిథిగా 125 గాజులరామారం డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఖైసర్ నగర్- 64లక్షల, రావి నారాయణ్ రెడ్డి నగర్ – రూ.19.00 లక్షల, వెంకటేశ్వరా స్వామి టెంపుల్, బాల్లయ్య నగర్- రూ.21.00 లక్షల, మహాదేవపురం యాషూవ మీసయ్య చర్చి దెగ్గర – రూ. 58.5 లక్షల, మహాదేవపురం సాయి బాబా టెంపుల్ - రూ.78.7.00లక్షల, బాలాజీ లేఔట్ లో రూ.54.7 లక్షల, శ్రీవేం ఎనక్లేవ్ లో రూ. 35.00 లక్షల , ఉషోదయ కాలనీ – రూ. 48.00 లక్షల, చంద్రగిరి కాలనీ – రూ. 225.00 లక్షల, లెనిన్ నగర్ – రూ. 68.00 లక్షల, పి ఎమ్ రెడ్డి కాలనీ లో- రూ. 47.5 లక్షల, ఇందిరా గాంధీ నగర్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 62.00 లక్షల, రోడ మెస్త్రీ నగర్ భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 30.00 లక్షల , శ్రీరామ్ నగర్-ఏ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10.00 లక్షల, శ్రీరామ్ నగర్-బి లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రూ.



10.00 లక్షల, శ్రీరామ్ నగర్-బి లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10.00 లక్షల, ఎన్.టీ.ఆర్ నగర్ - బి లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రూ. 10.00 లక్షల, ఎస్.సి.బి నగర్ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10.00 లక్షల వ్యయంతో,

129 సూరారం డివిజన్ పరిధిలో శారదా కాలనీ ఎల్గాన్స్ అవెన్యూ ఆవరణలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 41.5.00 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.

**124వ రోజు ప్రగతి యాత్ర...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని, కాలనీల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నాని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు సభ్యులు, మహిళా నాయకురాలు, కాలనీ బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకం ను ప్రారంభించిన మేయర్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : ఈరోజు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ రామకృష్ణ రావు, స్థానిక కార్పొరేటర్ పైడి మాధవి, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రగతినగర్ 22వ డివిజన్ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య మంత్రి అల్పాహార పథకం ను ప్రారంభించడం జరిగింది. భాగంగా మేయర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల విద్యార్థులకు అల్పాహారాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బడి పిల్లల భవితకు వరం, బలవర్ధకమైన ఉపాహారం అనే నినాదంతో మరో మానవీయ పథకానికి ముఖ్య మంత్రి కెసిఆర్ శ్రీకారం చుట్టారని, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 20లక్షల మంది పిల్లలకు ఉదయం పూట ఉపాహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడమని, బడి పిల్లల హాజరు మెరుగు పరచడమని, డ్రాపౌట్స్ సమస్యను తగ్గించడం, పిల్లల సామర్థ్యాన్ని మెరుగుపరచడమని తెలిపారు. ఇంత గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్య మంత్రి కెసిఆర్ కి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి చదువు మరియు పాఠశాలలో మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకొని,భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు



విజయలక్ష్మి సుబ్బారావు, చిట్ల దివాకర్, వెంకట రామయ్య, శ్రీరాములు, గాజుల సుజాత, శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ, బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి,బీసీ సెల్ జెనరల్ సెక్రెటరీ దశరథ్, మహిళా నాయకులు సబిత జలంధర్ రెడ్డి, 23వ డివిజన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రఫియా బేగం, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 8 నుంచి మూడు రోజుల సిటిజన్ పార్లమెంట్

సికింద్రాబాద్,అక్టోబర్ 06, వాయిస్ టుడే ప్రతినిధి: ఈ నెల 8వ తేదీ నుంచి మూడు రోజుల పాటు సిటిజన్ పార్లమెంటును నిర్వహించనున్నట్లు సిటిజన్ ఇండియా సీఈవో స్వాతి చంద్రశేఖర్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీతో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. పలువురు పార్లమెంటేరియన్లు, చట్టసభల నిర్వహణలో అనుభవం కలిగిన వ్యక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ తో కలిసి స్వాతి చంద్రశేఖర్ మాట్లాడారు .

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 1800 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో నుంచి 180 మందిని ఎంపిక చేసినట్లు వెల్లడించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్న యువతకు యూత్ పార్లమెంట్ లో పాల్గొనే అవకాశం కల్పించినట్లు వివరించారు. మొదటి రెండు రోజుల పాటు మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో, మూడు రోజు ఓయూలోని దూరవిద్యాకేంద్రం ఆడిటోరియంలో యూత్ పార్లమెంట్ పలు అంశాలపై చర్చించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## హమాలీ భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేని సన్మానించిన సభ్యులు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : హమాలీ వర్కర్స్ సంక్షేమ సంఘం సభ్యులు తమకు భవన నిర్మాణానికి స్థలం మంజూరుచేయించినందుకు కృతజ్ఞతగా ఈరోజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో పూవులమల్తో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల లో సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమా మహేష్, లక్ష్మణ్, స్వామి, దేవదానం, ఎమ్.శ్రీను, నాగయ్య, కరుణాకర్, సంక్షేమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, గడియారం, గొడుగులను పంపిణీ చేసిన కేకేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, భౌరంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు కూన కృష్ణ గౌడ్ - మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఈరోజు రాత పుస్తకాలు, గడియారం, గొడుగులతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తుంటే దానిని అడ్డుకునే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రతి పేద విద్యార్థికి పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని విద్యావంతుల నియోజకవర్గంగా మార్చడమే మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లక్ష్యమని అన్నారు. కుత్బుల్లాపూర్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే విదంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోని మన నియోజకవర్గానికి మంచి పేరు తేవాలన్నారు. పేద విద్యార్థుల చదువుకొరకు తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ క్రిష్ణా రెడ్డి, గోనె మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సీతారాం రెడ్డి, జంగా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ పల్లిలో అల్పహార పథకం ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే, సిడిఎంఏ

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ స్కూల్ లో ఎర్పాటుచేసిన అల్పహార పథకం కార్యక్రమంలో ఈ రోజు ముఖ్యఅతిధిగా కమీషనర్ అండ్ డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పమిలా సత్పతి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, ఎమ్మెల్యే కే పి వివేకానంద్ లతో కలిసి జ్యోతి ప్రజ్వాళన చేసి మొక్కలు నాటి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకంతో ఎంతోమంది పేద పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించి భవితవ్యానికి నాంది పలికినవారు అవుతరన్నారు.. ఈ తరం పిల్లలు సి.ఎం కేసిఆర్ స్ఫూర్తి తో మరింత ముందుకు వెల్లి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్కూల్ పిల్లలకు స్వయంగా వడ్డించి పిల్లలతో కలిసి అల్పహారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ కమీషనర్ కె సత్యనారాయణ, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులూ, స్కూల్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా రాణించాలి




కూకట్ పల్లిబీ అక్టోబర్ 6(వాయిస్ టుడే) ఖార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న కుట్టుమిషన్ల ట్రైనింగ్ లో భాగంగా సర్టిఫికెట్లు అందించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సొంత నిధులతో నియోజకవర్గంలోని 1000 మందికి మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించి ఉన్నత స్థానానికి వెళ్లాలన్న ఉద్దేశంతో తన వంతు సహాయంగా ఖార్డు సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించి ఈ విధంగా కుట్టుమిషన్లు అందిస్తున్నామని, ఇందుకు సహకరిస్తున్న ఖార్డు సంస్థ అధినేత సుమన్ దంపతులను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పండాల సతీష్ గౌడ్, సభియ గౌసుద్దిన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, ఖార్డు సంస్థ అధినేత సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు, శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు జరిగిన సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం పథకం ప్రారంభోత్సవంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీష్ రావు తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ కార్యక్రమంలో ఎంపీలు రంజిత్ రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే: ఈరోజు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలు నిర్వహణలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో బతుకమ్మ ఘాట్ల వద్ద ఏర్పాట్లు, తగు చర్యలు అదే విధంగా భద్రత వంటి అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులకు అండగా ఉంటా : కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : జీడిమెట్ల సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులు వారి సమస్యల పరిష్కారం కోసం ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో.. విషయం తెలుసుకున్న పోలీసులు కంపెనీ కార్మిక నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కంపెనీ కార్మికులు జీడిమెట్ల బస్ డిపో వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అక్కడికి చేరుకొని సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులకు తన మద్దతును తెలియజేశారు. కార్మికులతో కలిసి రోడ్డుపైనే బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వం, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హక్కులను కేసీఆర్ ప్రభుత్వం కాలరాస్తుందని.. రాష్ట్రంలో నియంత పరిపాలన సాగుతుందని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాలు నిరసన తెలిపి ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి... బీఆర్ఎస్ పార్టీ నాయకుల కనుసన్నల్లో పోలీసులు పనిచేస్తురన్నారు. రోజుల తరపడి కంపెనీ కార్మికులకి రావాల్సిన బకాయిల కొరకు దీక్ష చేస్తున్నా ఎమ్మెల్యేకు ఉలుకు పలుకులేదన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉంటె కార్మికులకు న్యాయం జరగదని.. ఉన్న కంపెనీలు కూడా మూతపడతాయన్నారు. తాను ఎమ్మెల్యే కాగానే సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కరించి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులను ప్రభుత్వం కల్పిస్తోంది: శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్: విద్యార్థులకు నాణ్యమైన విద్య, అత్యాధునిక మౌళిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ఎన్నో ఉద్యమాలకు కేంద్రబిందువుగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో మెరుగైన వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారన్నారు. అందుకు అనుగుణంగానే వర్సిటీకి వస్తున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన వసతిని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటికే నూతన హాస్టల్ భవనాలు, పరిపాలనా భవనం, అదనపు తరగతుల కాంప్లెక్స్ నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు.



## నాచారంలో బిజెపి నేతల నిరసన

# ప్రశ్నిస్తే... దౌర్జన్యమా

సికింద్రాబాద్, తార్నాక అక్టోబర్ 06:(వాయిస్ టుడే ప్రతినిధి) నాచారం డివిజన్ లో నూతన పనులకు శంకుస్థాపన చేస్తున్న నేపద్యం లో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నీ స్థానికులు, బిజెపి నేతలు ప్రశ్నిచే ప్రయత్నం చేశారు. ఈ క్రమం లో బిఆర్ఎస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బిజెపి నేతలు మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ నాచారం లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా తమ వైఖిరిని మార్చుకోవాలని సూచించారు. అధికార బలం తో దౌర్జన్యం తగదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాష్, బిరాదర్ హనుమంత్, రాగిరి మోహన్ రెడ్డి, పాదం వెంకటేష్, అభిషేక్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, క్రాంతికుమార్, కృష్ణ, నరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు వాగ్దానాలతో ప్రజల్ని మోసం చేస్తున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లిబీ అక్టోబర్ 6(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో 2016 లో శంకు స్థాపన చేసిన ప్రభుత్వ కళాశాల భవనం ఇప్పటికి పూర్తి చేయలేని అసమర్ధ ఎమ్మెల్యే అని పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం విమర్శించారు.

శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి 2016 లో కడియం శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేసి ఇప్పటివరకు కళాశాల భవనాన్ని నిర్మాణం జరగలేదని, ఇప్పుడున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి త్వరలో కళాశాల భవనం కడతామని మాట ఇచ్చి ఇప్పటివరకీ నిర్మించనందుకు విఫలమైన ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యాన్ని తప్పు పడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని కళాశాలని ఆయన సందర్శించారు. ఈ క్రమంలో సత్యం శ్రీరంగం ను పోలీసులు అరెస్ట్ చేసి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూకట్ పల్లి నియోజకవర్గంలో 90 శాతం అభివృద్ధి జరిగిందని అన్నారు.





## అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, అక్టోబర్ 6(వాయిస్ టుడే) ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని కూకట్ పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, జోనల్ కమిషనర్ మమత ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచించే గొప్ప ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని ఇప్పటికే నిరుపేద విద్యార్థులైన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యం భోజనం పెట్టడమే కాకుండా నేడు అల్పాహారం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఎంతోమంది నిరుపేద బిడ్డలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారని వారందరికీ నేనున్నానని భరోసా కల్పిస్తూ అండగా ఉంటున్న మన ముఖ్యమంత్రి లాంటి గొప్ప నాయకుడు మరెక్కడా లేరన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నీ నిరుపేదలకు మేలు చేకూర్చే వేనని ఆయన ఆలోచన ముందుగా పేదల కుటుంబం నుంచి మొదలవుతుందని అన్నారు. కేవలం 10 ఏళ్లలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలకు మహర్దశ

**ఇంద్రేశం అభివృద్ధికి జివిఆర్ ఎంటర్ప్రైజెస్ చేయూత**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



వాయిస్ టుడే, పటాన్ చెరు: జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో 3 కోట్ల 46 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం, జనసంద్రమైన ఇంద్రేశం గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలకు మహర్దశ చేకూరిందని అన్నారు. పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలోని పిఎన్ఆర్ టౌన్షిప్ లో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సహకారంతో ఒక కోటి 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్కే వన్ కాలనీలో రెండు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.

## ఫార్మారంగంలో సాంకేతికతకు పెద్దపీట

**గీతంలో నిర్వహించిన ఫార్మా కాంక్లేవ్ లో స్పష్టం చేసిన వక్తలు**




పటాన్ చెరు: ఫార్మాస్యూటికల్ రంగం ఇటీవలి సంవత్సరాలలో గణనీయమైన మార్పులను చవిచూసిందని, దాని భవిష్యత్తును రూపొందించడంలో నూతన సాంకేతికలు కీలక పాత్ర పోషించనున్నట్టు పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో 'ఫార్మా భవిష్యత్తు – తక్షణ ఆవశ్యకత' అనే ఇతివృత్తంతో శుక్రవారం 'ఫార్మా కాంక్లేవ్–2023'ని నిర్వహించారు.

ఫార్మా పరిశ్రమ నిపుణుల ఆలోచనలు తెలుసుకుని, పరిశ్రమ–విద్యారంగం మధ్య అంతరాన్ని తగ్గించడం, మెరుగైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేసే అత్యాధునిక పరిశోధనలో సహకరించుకోవడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. పరిశ్రమ అధినేతలు, నిపుణులతో సహా విశిష్ట అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొని, . ఫార్మా పరిశ్రమ వృద్ధిలో సాంకేతికత పాత్రను గ్రాన్యూల్స్ ఇండియా ముఖ్య మానవవనరుల విభాగ అధికారి ఉమారావు నొక్కిచెప్పారు.

## మూడు లక్షలు డబ్బులు తీసుకుంటూ ఏసీబీ చిక్కిన బంజారాహిల్స్ ఇన్ స్పెక్టర్ నరేందర్



బంజారా హిల్స్ అక్టోబర్ 6 (వాయిస్ టుడే) బంజారా హిల్స్ ఏసీబీ కేసులో ట్విస్ట్..పబ్ నిర్వాహకుల ఫిర్యాదుతో కేసు నమోదు. రూ.4.5 లక్షలు అడిగారు అని ఫిర్యాదు.. ఇవ్వకపోవడంతో తనను వేధిస్తున్నారనీ ఫిర్యాదు..గత నెల 30 న పబ్ నిర్వాహకుడిని తీసుకు వెళ్ళారని ఫిర్యాదు చేసిన యజమాని లక్ష్మన్ రావు. మిస్ కండక్ట్ కింద కేసు నమోదు చేసిన ఏసీబీ.నోటీసులు ఇచ్చి విచారణ చేయనున్న ఏసీబీ అధికారులు: నరేందర్, ఎస్ ఐ నవీన్, హెూం గార్డు హరి.

## కేసీఆర్ ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకంపై నిప్పులు చెరిగిన బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ ..

బాగ్ లింగం పల్లి: అక్టోబర్ 6 (వాయిస్ టూ డే) ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచకుండా, అపరిశుభ్రంగా ఉంటున్న మరుగుదొడ్ల వద్ద మా బీసీ బహుజన పిల్లలు బ్రేక్ ఫాస్ట్ చెయ్యాలా ? కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని మీ ఎన్నికల ప్రచారానికి వాడుకోవడం మాని పిల్లలకు పటిష్ట భవనాలు నిర్మించాలి . అల్పాహార పథకం పేరిట ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నాన్ని కేసీఆర్ కొనసాగిస్తున్నారని దాసు సురేశ్ విమర్శించారు.

బీహార్ రాష్ట్ర తరహాలో అన్ని రాష్ట్రాలు బీసీల లెక్కలు తేల్చాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 లోనే సమగ్ర కుటుంబ సర్వేను బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని... కానీ ఆ లెక్కలను బహిర్గతం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం తన బిసి వ్యతిరేక విధానాన్ని వదిలి... బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బీసీ రాజ్యాధికార సమితి 25 స్థానాలలో పోటీచేయనున్నట్లు దాసు సురేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి, ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న,జక్క వీరస్వామి,ఆకాష్ వైద్యనాథ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ నిమజ్జన వేడుకలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

చిట్కుల్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలో పాల్గొన్న : కాట సుధా శ్రీనివాస్ గౌడ్. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్యర్వంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై గణనాథుడిని దర్శించుకున్న లిసంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాధవి నరేందర్ రెడ్డి, వెంకట్ గౌడ్, వీరేందర్ రెడ్డి, షేక్ అజ్జు, రఘు శంకర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యం

## కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

ఫతే నగర్ :అక్టోబర్ 6(వాయిస్ టుడే) మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు ఖర్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా స్వయం ఉపాధి కొరకు ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను ఫతేనగర్ డివిజన్ పరిలోని భగత్ సింగ్ పార్క్, భరత్ నగర్ కాలనీ, ప్రభాకర్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. దీని ద్వారా టైలరింగ్‌లో శిక్షణ పొందిన 135 మహిళలకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో కుట్టు మిషన్లను, ధృవీకరణ పత్రాలను స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తోకలసి శు క్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆలోచనలు చేస్తోందని, చేసిన ఆలోచనలన్నీ ఫలితాలు ఇవ్వకపోవచ్చు కానీ నేడు ఒక మెట్టు ఎక్కగలిగామన్నారు. మహిళలకు ఉపాధి గురించి అవగాహన కల్పించి ప్రభుత్వం తరపున ఉన్న అవకాశాలను తీసుకురావడానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖర్డ్ స్వచ్ఛంద సంస్థ సేవలను ఇక్కడికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఓ ఇందిరా, మురళి, డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సాగర్, కన్నయ్య, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ లో జరిగే కార్యక్రమాల బిఎల్ సంతోష్ ని వివరించిన కీర్తి రెడ్డి

జూబ్లీహిల్స్ అక్టోబర్ 6 (వాయిస్ టుడే) రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కీర్తి రెడ్డి బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు. మరియు జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి సంబంధించి పార్టీ కార్యకలాపాల గురించి చర్చించడం జరిగింది.







# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

## కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

బాలానగర్ : అక్టోబర్ 6(వాయిస్ టుడే) రాష్ట్రంలో సంస్కృతీ సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డల సంతోషం కోసం సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీకీ శ్రీకారం చుట్టారని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించా రన్నారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు చేయిస్తున్నారు. బతుకమ్మ పండుగ సమీపిస్తుండటంతో రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు ఈ చీరలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ఎన్నికలంటే భయమెందుకు..?

**షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలి**

**వికె 7 ఓసీకి కేంద్రం అనుమతులు ఇవ్వాలి**

**వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వట్టికొండ మల్లిఖార్జున్ రావు**




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలంటే అధికార బిఆర్ఎస్ సర్కారు సంఘం టిబిజికెస్ కు భయమెందుకని, కార్మికులకు సేవచేసి ఉంటే భేషరతుగా ఎన్నికల్లో పాల్గొనాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కొత్తగూడెం ఏరియా కార్యదర్శి వట్టికొండ మల్లిఖార్జున్రావు అన్నారు. రుద్రంపూర్ సిపిఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అరవింద్ సూద్ అనే లాయర్ ను నియమించుకొని రూ. లక్ష రూపాయలు ముట్టచెప్పి హైకోర్టులు ఎన్నికలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, సింగరేణి యాజమాన్యం వెనుక ప్రభుత్వం హస్తం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, గుర్తింపు సంఘం టిబిజికెఎస్ ఫైరవీలకే పరిమితం కావడంతో ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఎన్నికలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల కాలం వరకు గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసిన యూనియన్లు యాజమాన్యానికి, గుర్తింపు సంఘానికి తొత్తులుగా మారి ఎన్నికలు జరగకుండా అడ్డుకోవడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు. వికె–7 ఓసీ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే అనుమతులు ఇవ్వాలని, ఓసీ ప్రారంభం కాకపోవడం వల్లే సుమారు 900 మంది కాంట్రాక్టు కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డు పాలయ్యారన్నారు. ఓసీ ప్రారంభం కాకపోవడం వల్లే ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు డిప్యూటేషన్ పై వేరే ఏరియాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ వికె.7 ఓసీని జికె ఓసీ తరహాలో సింగరేణి యాజమాన్యమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. జెవిఆర్ ఓసీలో ప్రైవేటు లోడర్ ను వెనక్కు పంపడం వెనుక ఏఐటియుసి పోరాటం, కృషి ఉందని అన్నారు. కార్మికుల సమస్యలపై చర్చిందుకే మైన్స్ కమిటి, ఫిట్ సేఫ్టీ కమిటీ, క్యాంటీన్ కమిటి, ఇతర కమిటీల్లో అన్ని యూనియన్లను ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు జి.వీరస్వామి, జె.గట్టయ్య, ఎస్.కె.ఉమాయున్, రాంచందర్, రాజేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.



## ఆశలకు పిక్స్ వేతనము 18000 వేలు ఇవ్వాలి

**కదం తొక్కిన ఆశలు ర్యాలీఅంబేద్కర్ చౌక్‌లో గంటపాటు రాస్తా రోకో**

మక్తల్ అక్టోబరు 06 (వాయిస్ టుడే): బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశా కార్యకర్త లను ఉద్దేశించి మాట్లాడుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు మక్తల్ పట్టణంలో గత 12 రోజుల నుండి నిర్వాధిక సమ్మె ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె నిర్వహిస్తున్నారు అందులో భాగంగానే అంబేద్కర్ చౌక్ చౌకులో రాస్తారో రోగ్ నిర్వహించారు. కార్యకర్తలు ఉద్దేశించి ప్రసంగించారు.ప్రభుత్వ దావకానాల్లో ప్రసవాల సంఖ్య పెరగడం అంటే ఆశా కార్యకర్తల శ్రమ ఫలితమేనని అన్నారు. ప్రజలలో చైతన్యం కలిగించి ప్రభుత్వ ఆసుపత్రిలోకి ప్రజలు వచ్చేటట్టు చేయడంలో ఆశా కార్యకర్తల యొక్క కృషి ఎంతో ఉందని అన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడిన చరిత్ర ఆశా కార్యకర్తలని ఇలాంటి ఆశ కార్యకర్తలను ప్రభుత్వము నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఆశా కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు ఆశా కార్యకర్తల చేత స్కూటమి డబ్బాలను మోపించే పద్ధతిని మానుకోవాలని అన్నారు మాట్లాడుతు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆశా కార్యకర్తలకు వేచి ఉండే గదులను ఏర్పాటు చేయాలని ఎంతో శ్రమపడి ప్రభుత్వాసుపత్రిలకు రోగులను తీసుకొస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశార అంతకు ముందు పట్టణంలో ప్రధాన వీధులా గుండ ర్యాలీ చేసి అంబేద్కర్ చౌక్‌లో రాస్తారో రోగ్ చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా యూనియన్ తో చర్చించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే సమ్మెను ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకురా లు. ఇందిరా, స్వప్న, యశోద, అమీనా బేగం, అనురాధ, సుజాత, పార్వతమ్మ, వెంకటమ్మ, జ్యోతి, ఆశ బి, పద్మ, రాధిక, ఆశమ్మ, రషీత బేగం, లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు

## ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



మక్తల్ అక్టోబర్ 06 (వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ప్రజలు మరియు విద్యార్థుల ఇబ్బంది దృష్ట్యా వెంటనే ఏర్పాటు చేయాలని బి జె వై ఎం మక్తల్ శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతనెల నుండి ఆధార్ అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన కారణంగా మఖ్తల్ మున్సిపాలిటీ అయ్యిఉండి కూడా ఆధార్ అప్డేట్ కోసం ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అక్కడ కూడా సర్వర్ ఇష్యూ ఉందని కారణాలు చెప్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయాన్ని ఈ విషయమై అధికారులు తక్షణమే స్పందించి ఆధార్ అప్డేట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మంజునాథ్, కావలి నర్సింహా, కుర్వ లింగం, బ్యాటరీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎంఎల్ ఏ అభ్యర్థిగా జాన్సన్ నాయక్



ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ తరపున కేటీఆర్ కు సన్నిహితుడైన భూక్య జాన్సన్ నాయక్ కు టిక్కెటు కేటాయించిన సందర్భంగా. జె ఎస్ ఎల్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాదవ్ కృష్ణ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం టి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు మంత్రి కేటీఆర్ కు అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

## ఈద్ మిలద్ ఉన్ నభీ (మహ్మద్ ప్రవక్త) కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ




భద్రాద్రి కొత్తగూడెం 6 (వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన రైల్వే అండర్ బర్జ్ నుండి ఓల్డ్ డిపో వరకు ర్యాలీ లో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయి భాయి,దేశ ప్రజలందరూ కూడా ప్రవక్త బోధనలు అనుసరించాలని అన్నీ కులాల అన్నీ మతాల ప్రజలు కలిసి మెలిసి అన్నదమ్ముల వలె మెలగాలని ప్రవక్త జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎడవల్లి, అనంతరం ముస్లిం సోదరులు ఎడవల్లి కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ అక్బర్,చుంచుపల్లి మండల మైనార్టీ అద్యక్షులు మహ్మద్ పక్రొద్దిన్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అర్గ నైజింగ్ సెక్రెటరీ ఖాదర్, పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దిన్, లక్ష్మీదేవిపల్లి మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్, బీసీ నాయకులు పాంచాల నాగభూషణం, సాంబయ్య, మొద్దు శీను తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలపై అవగాహన సదస్సు



భద్రాద్రి కొత్తగూడెం 6 (వాయిస్ టుడే): ఆర్ఓఎఫ్ఆర్, ఎల్టీఆర్, పిసా చట్టాలపై అవగాహనకు నిర్వహించనున్న సమావేశంలో డిఆర్డీఓ, డిపిఓ, సహకార అధికారి, డివిషనల్ పంచాయతి అధికారులు,ఎంపిడివోలు, ఎంపివోలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, పిసా వైస్ ప్రెసిడెంట్స్ , సెక్రటరీస్ మొబలైజర్స్ పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ తెలిపారు. 7వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు భద్రాచలం ఐటిడిఎ కార్యాలయ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో చట్టాల పట్ల విశేషమైన అనుభవమున్న సీనియర్ న్యాయవాది త్రినాదరావు ఆర్వోఎఫ్ఆర్, ఎల్ టి ఆర్, పిసా చట్టాల అమలుపై అమూల్యమైన న్యాయ సలహాలు, సూచనలు అందచేస్తారని ఆయన తెలిపారు.

# 22కోట్లతో నూతన మంచినీటి పైపులైనునకు శంకుస్థాపన చేసిన MLA

## కిన్నెరసాని జలాల పథకం నా కృషి: వనమా



భద్రాద్రి కొత్తగూడెం 6 (వాయిస్ టుడే): కొత్తగూడెం మున్సిపాలిటీలో గతంలో 1989 లో వాని మొట్టమొదటిసారిగా MLA అయినతరువాత, కొత్తగూడెం పట్టణానికి మంచినీరు అందించాలనే ఉద్దేశంతో, ఆనాడు 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న కిన్నెరసాని నుండి పైపులైను ద్వారా మంచినీటి పథకాని ప్రారంబించడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు అదే పైపులైను ద్వారా మంచినీటిని కొత్తగూడెం పట్టణానికి అందిస్తున్నాము. ఆనీ పైపులైను వేసి సుమారు 30 సంవత్సరాలు అయిన దృష్ట్యా, అక్కడక్కడ పైపులైన్లు లీక్ కావడం జరుగుతుంది. దానిని దృష్టిలో వుంచుకొని CMతో మాట్లాడి, నూతన పైపులైనుకు శ్రీకారం చుట్టాదం జరిగింది. దానిలో 22 కోట్లతో నూతన పైపులైనుకు టెండర్లు కూడా పిలవడం జరిగింది. శుక్రవారం నాడు MLA వనమా ఎంతో అట్టాహాసంగా రేగళ్ళ క్రాస్ దగ్గర పైపులైను నిర్మాణానికి శంకుస్తాపన చేసారు. వెంటనే పనులు ప్రారంబించాలని అధికారులను ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో వనమా రాఘవేందర్ రావు , ZP వైస్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ రావు, మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, లక్ష్మీదేవిపల్లి MPP భూక్యా సోనా, మున్సిపల్ కమీషనర్ రఘు, మున్సిపల్ DE రవి, DPO ప్రభాకర్, పబ్లిక్ హెల్త్ DE AEలు, మరియు %ు=ూ% నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజాలు పాల్గొన్నారు.



## సింగరేణిలో టెన్నిస్ పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం 6 (వాయిస్ టుడే): కార్పొరేట్ డబల్యూపిఎస్ & జిఏ ఆధ్వర్యంలో ఏరియా లెవెల్ లాన్ టెన్నిస్ పోటీలు ప్రారంభం సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో తేది. 06.10.2023, శుక్రవారంనాడు కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు ఉదయం 10.00 గంటలకు కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు ఏరియా లెవెల్ లాన్ టెన్నిస్ పోటీలను ముఖ్య అతిధిగా సిఎంఓ పి.సుజాత, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు మరియు ఏసిఎంఓ విక్టర్ వందనం విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి ఉల్లాసానికి మాత్రమే కాకుండా మానసిక మరియు శారీరక ధృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. చిన్నతనం నుండి క్రీడలను మన రోజు దినచర్యలలో ఒక భాగముగా పాటించినట్లయితే "ఆరోగ్యమే మహా భాగ్యం" లాగా మంచి ఆరోగ్యాన్ని సంపాధించొచ్చని అన్నారు. అదే విధముగాఈ క్రీడలలో సీనియర్ క్రీడాకారులతో పాటు యువ ఉద్యోగులు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో మన సంస్థ మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం మెన్స్ సింగిల్స్, డబుల్స్ మరియు వెటరన్ సింగిల్స్, డబుల్స్ వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులను అక్టోబర్ 19 మరియు 20 వ తేదీలలో శ్రీరాంపుర్ ఏరియా లో జరిగే కంపెనీ లెవెల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇదే విధముగా ప్రకాశం స్టేడియం నందు కార్పొరేట్ ఏరియా నందు పని చేసే మహిళా ఉద్యోగులకు డిపార్ట్మెంటల్ త్రో బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా సిఎంఓ పి.సుజాత, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, ఏసిఎంఓ విక్టర్ వందనం, వెల్ఫేర్ ఆఫీసర్ & కార్యదర్శి సెక్రెటరీ టి. శ్రీనివాస రావు తో పాటు సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కో–ఆర్డినటర్ ఏ.వి.రమేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా డిప్యూటీ మేయర్

**ఆపదలో అండగ నిలవడమే నాయకత్వ లక్షణం: బుడిగే సవిత**



మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 6 :- ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవుగా అండగా నిలవాలనే మంచి మనసు గల మానవతావాది జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిగే సవిత గౌడ్ అన్నారు కార్పొరేషన్ పరిధిలోగల వికలాంగుల కాలనీలో నివాసం ఉండే రాజు అనే దివ్యాంగుడు మృతి చెంది దీనావస్తలో ఉన్న ఆ పేద కుటుంబం పరిస్థితిని తెలుసుకొని మానవతా దృక్పథంతో 25 కేజీల బియ్యం కొంత నగదును తన ద్వారా ఆ బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారని సవిత గౌడ్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**లబ్ధి దారులకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతులు మీదుగా చెక్కులు పంపిణీ అందించడం జరిగింది. గ్రామం బాదనకల్**



ముస్తాబాద్ అక్టోబర్. 06 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బదనకల్ గ్రామంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. రాయం రంజిత్ 55,000, కస్తూరి మానస 48,500, చాముండేశ్వరి.14, 000 రూపాయల CMRF చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రపు వెంకటేశ్వరి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల నరసింహులు. చల్లదేవరెడ్డి మాజీ ఏఎంసి. డైరెక్టర్ చిగురు నరేష్ . వార్డు మెంబర్, కొమ్మాట వెంకటయ్య గణగోని వెంకటస్వామి, బిఆర్ఎస్. సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చీరలు పంచిన రెడ్డిశెట్టి శ్రీనివాస్

**మహిళల కండ్లలో ఆనందాన్ని చూసామన్న కార్పొరేటర్ శారదా మనోదర్ రెడ్డి**



మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 6: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు ఆడపడుచుల్లో ఎంతో ఆనందాన్ని నింపుతున్నాయని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా స్పష్టం చేశారు కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ ప్రాంతంలో గల పెద్ద మసీద్ వద్ద ప్రాంగణంలో గల చౌక ధరల దుకాణం వద్ద స్థానిక కార్పొరేటర్ శారద మనోదర్ రెడ్డి శుక్రవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా హాజరై ఆడపడుచులకు కార్పొరేటర్ తో కలిసి చీరలను పంపిణీ చేశారు

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శనివారం, 7 అక్టోబరు, 2023



## చీరలు పంపిణీ చేసిన కౌన్సిలర్ వెంకట్ రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 6:- నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలకు పండుగ కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం పట్ల మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు చిరుకానుకగా చీరలను అందించి మహిళల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతుందని స్వయంగా మహిళలు చీరలు పంపిణీ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు స్థానిక మహిళలు తదితరులు ఉన్నారు



## పాత ముగ్ధుంపురంలో బతుకమ్మ చీరల పంపిణీ

వాయిస్ టుడే (నర్సంపేట): చెన్నారావుపేట మండలం పాత మగ్దుంపురంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య ఉపసర్పంచ్ మేకల సదయ్య గ్రామ కార్యదర్శి మహమ్మద్ శంషుద్దీన్ కో ఆప్షన్ సభ్యులు ననమాస కరుణాకర్ వార్డ్ మెంబర్స్ నాంపల్లి వీరయ్య సయ్యద్ జాన్ సి ఏ సుంకరి రమ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధిపై చెన్నారావుపేట నడిబొడ్డున చర్చకు సిద్ధం

వాయిస్ టుడే (నర్సంపేట): చెన్నారావు పేట బి. ఆర్. ఎస్ పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణా రెడ్డి మాట్లాడుతూ శంకుస్థాపనలు కాదు..పూర్తి చేసి చూపిస్తాం పని చేసే నాయకుడు ఎవరో మాటలు చెప్పే నాయకుడెవరో ప్రజలకు తెలుసు సబ్జెక్ట్ మీద మాట్లాడడం చేతకాక..ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. చెన్నారావుపేట మండల అభివృద్ధి విషయంలో చెన్నారావుపేట మండల కేంద్ర నడిబొడ్డున చర్చకు సిద్ధమని కాంగ్రెస్ నాయకులకు సవాల్ చేశారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత అయిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేశారని వాటిని ఖండిస్తున్నామని అన్నారు.ఎన్నికలు వస్తున్నందునే ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తున్నారని మాట్లాడడం తగదని ఎమ్మెల్యే గా గెలిచినప్పడి నుండి ఈ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే విశేషంగా కృషి చేశారని, మండలంలోని అన్ని గ్రామాల్లో లింక్ రోడ్లు,మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు, బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేదేనని అన్నారు.

## ఇది ప్రజాస్వామ్యమా ?
## లేక రాజరికపు పాలనా అనుకుంటున్నారా ?



హనుమకొండ (వాయిస్ టు డే): మంత్రి కే టీ ర్ పర్యటన సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...

ఏం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ కు ఎందుకింత భయం ? ఒక మంత్రి కే.టి.ఆర్ వస్తున్నాడు అంటే ఇంత నిర్భందమా ? ఎక్కడికక్కడ నగరమంత పోలీసులతో పహర కాస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అంటే మీరు ఎందుకు ఇంత భయపడుతున్నారు ? కాంగ్రెస్ పార్టీ నాయకులను అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ లు చేసి పోలీస్ స్టేషన్ లో పెడుతున్నారు. ఇది ప్రజాస్వామ్యమా ? రాజరికపు పాలనా అనుకుంటున్నారా ? ఇది దుర్మార్గం, అక్రమం, మేము ఇలాంటి చర్యలను ఖండిస్తున్నాం. పోలీసులను అడ్డం పెట్టుకొని మంత్రులు ఏం.ఎల్.ఏ లు ప్రతిపక్ష నాయకుల గొంతులు నొక్కుతున్నారు. నియోజకవర్గంలో ఒక్క ఇల్లు ఇవ్వని అసమర్ధ ఏం.ఎల్.ఏ. ఎవరైనా రాష్ట్రంలో ఉన్నాడంటే అది కేవలం వినయ్ భాస్కర్ మొదటి వరసలో ఉంటాడు, ఇలాంటి అసమర్ధ ఏం.ఎల్.ఏ. గతంలో వరంగల్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎన్నికలు రాబోతున్న తరణంలో ఇప్పుడు ఏం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ కే.టి.ఆర్. ను పిలిచి కొత్త హామీలతో, శంకుస్థాపనల పేరుతో మరొక సారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడు. ఇలాంటి మోసపూర్తి నాయకుల మాటలు నమ్మవద్దని, అధికారం కోసం వీరు ఎంతకైనా తెగిస్తారని, తొమ్మిది నర సంవత్సరాలల్లో చేయనిది ఎప్పుడు ఏం చేస్తారో ప్రజలు, విద్యావంతులు మేధావులు గమనించాలని నాయిని రాజేందర్ రెడ్డి పత్రికా విలేఖరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

# గుర్తింపు సంఘం ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన ఏఐటియుసి

### ఏఐటియుసి న్యాయ పోరాటంతో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు.

### వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సింగరేణిలో అక్టోబర్ 28న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేయడానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) హైదరాబాద్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆయన యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు సంవత్సరాలు గడిచినా ఏఐటీయూసీ యూనియన్ సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరినా నిర్వహించక పోవడం వల్ల ఏఐటీయూసీ ఒంటరిగా హైకోర్టు కు వెళ్లి ఎన్నికలు జరుపాలని కేసు వేయడం జరిగిందని ఆయన అన్నారు. కోర్టు మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని ఫిబ్రవరి లో తీర్పు ఇచ్చిందని, కానీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుపకుండా ఏమేమో కారణాలు చెప్పి వాయిదా వేస్తే, ఏఐటీయూసీ తిరిగి కోర్టు కు వెళ్ళి కార్మిక శాఖ పై ఒత్తిడి తేవడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర కార్మిక శాఖా పలు సార్లు అన్ని కార్మిక సంఘాల తో చర్చలు జరిపితే 14కార్మిక సంఘాలు ఎన్నికలు నిర్వహించాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కు వ్రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశాయని, దీని ఆధారంగానే డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సెప్టెంబర్ 27న ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారని, ఈ షెడ్యూల్ విడుదల సమయంలో 12 కార్మిక సంఘాలు హాజరు కాలేదని, వారిని యాజమాన్యం మభ్యపెట్టి సింగరేణి భవన్ లో సమావేశం జరిపి ఎన్నికలు జరుపకుండా కుట్రకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. కార్మిక వర్గ శ్రేయస్సు కోసం, సంస్థ రక్షణ కోసం ఎన్నికలు నిర్వహించాలని ఏఐటీయూసీ కోర్టు కు న్యాయ పోరాటం చేయడం వల్ల, నేడు ఏఐటీయూసీ, బి.ఎం.ఎస్ తో పాటు మిగతా కొన్ని కార్మిక సంఘాలు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం మాటలు పట్టించుకోకుండా సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగేందుకు కార్మిక శాఖకు సహాకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి యూసఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎస్.బోసు, నాయకులు వంగా వెంకట్, అళవందార్ వేణు మాధవ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు వృత్తి విద్యా కోర్స్‌లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

### జీఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి కే.బసవయ్య

భద్రాద్రి కొత్తగూడెం 6 (వాయిస్ టుడే): సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో తేదీ. 06.10.2023, శుక్రవారం నాడు బాబుక్యాంప్, గాజులరాజం బస్తీ, మధురబస్తీ, ప్యూన్ బస్తీ, పాత కొత్తగూడెం మరియు గౌతమ్ నగర్ మహిళలకు ఉచిత బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు టైలరింగ్ శిక్షణా తరగతులను జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి కే.బసవయ్య ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి శ్రీ కే.బసవయ్య మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగ కుటుంబ మహిళలు మరియు పరిసర ప్రాంత మహిళలు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృత్తి విద్యా కోర్సులను సక్రమంగా ఉపయోగించుకొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా ఈ రోజు బాబు క్యాంప్, గాజులరాజం బస్తీ, మధురబస్తీ, ప్యూన్ బస్తీ, పాత కొత్తగూడెం మరియు గౌతమ్ నగర్ మహిళలకు ఉచిత బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, మరియు టైలరింగ్ శిక్షణా తరగతులను ప్రారంభించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులు చాలా విలువైనవని శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు.

ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని, అదే విధముగా తాము తయారు చేసిన వాటిని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ నందు స్టాల్స్ ఏర్పాటుచేసుకొని విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి కే.బసవయ్య తో పాటు ఏజీఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, వెల్ఫేర్, సేవా & కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మునిలా, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, సేవా కో-ఆర్డినేటర్లు మీనాక్షి, రమాదేవి, సుజాత, హిమబిందు, రాజేశ్వరి, వహీదా, దీప, స్వర్ణలత, శిక్షకులు యాకుబ్బి, ఇందుమతి, రుబీన కవిత.మరియు ఇతర సేవా సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రభుత్వ బడుల్లో అల్పాహార పధకానికి శ్రీకారం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 (వాయిస్ టుడే): గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులు ఉదయం అల్పాహారం తీసుకోకుండానే బడులకు వచ్చి మధ్యాన్నం వరకు ఆకలితో అల్లాడుతున్నట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నేటి నుండి ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. సి,.ఎం. అల్పాహార పథకం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరమని జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే అన్నారు. శుక్రవారం పిట్లం లోని బోయవాడ లో గల ఎంపిపిఎస్ పాఠశాలలో అల్పాహార పథకాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫెదర్ శోభ తో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తూ ఆలోచనలు చేస్తుంటారని, మదిలో పుట్టిన మరో మానవీయ కోణ పథకమే సీఎం బ్రేక్ఫాస్ట్ అని అన్నారు విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు అల్పాహారం తీసుకోకుండా మధ్యాన్నం వరకు ఆకలితో ఉండడం వల్ల నీరసించి పోయి ఆరోగ్యపరమైన సమస్యలకు కారణమవుతున్నదని, చదువులపై కూడా అంతగా దృష్టిపెట్టడం లేదని, గుర్తించిన ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్నదని అన్నారు. జిల్లాలో నేడు కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి ఎంపిపిఎస్ పాఠశాల, రామారెడ్డి మండలం ఇష్ణపల్లిలోని ప్రాథమిక పాఠశాల, బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ లోని ఎంపిపిఎస్, పిట్లం లోని బోయవాడు ఎంపిపిఎస్ పాఠశాలల ఈ అల్పాహార కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం వండిన పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేస్తూ పిల్లలకు ఆప్యాయంగా అల్పాహారం వడ్డించారు. రోజు ఒక వెరైటీ చొప్పున మెనూ ప్రకారంపోషక విలువలు కలిగిన ఇడ్లి, పూరి, కిచిడి వంటివి రోజు అల్పాహారంగా అందించనున్నామన్నారు. శుచి, శుభ్రత పాటిస్తూ పిల్లలపై చాలా కేర్ తీసుకొని అల్పాహారం అందించాలని నిర్వహుకులకు సూచించారు. పిల్లలు కూడా బాగా చదివి సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఆశీర్వదించారు. కాగా దేవునిపల్లి అల్పాహార పథకాన్ని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజిబుద్దీన్, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ ఇందుప్రియ, పిప్పిరి ఆంజనేయులు, డీఈఓ రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో రైస్ మిల్లర్ల బియ్యం అక్రమాలపై సి.బి.ఐ కి ఫిర్యాదు చేస్తాం

### మంత్రి గంగుల కమలాకర్, కార్పొరేషన్ చైర్మెన్ రవిందర్ సింగ్ అండదండలతో రెచ్చిపోతున్న మిల్లర్లు

### సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి




కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే) కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్ల అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని,బియ్యం అక్రమ తరలింపు సమగ్ర విచారణ జరిపించడానికి మిల్లర్ల అక్రమాలపై సి.బి.ఐ కి పిర్యాదు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్,ఆ శాఖ కార్పొరేషన్ ఛైర్మెన్ సర్దార్ రవీందర్ సింగ్ ల అండదండలతో మిల్లర్లు జిల్లాలో రెచ్చిపోతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆరోపించారు శుక్రవారం కరీంనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి పెరిగిపోయిందని,ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ దోపిడీ దారులు ఎక్కువ అవుతున్నారని

గత కొంత కాలంగా కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్లు,వరంగల్ జిల్లాకు చెందిన మరో వ్యాపారి కలిసి తమిళనాడు తో పాటు ఇతర రాష్ట్రాలకు బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని,వారికి పూర్తి అండగా మంత్రి కమలాకర్,కార్పొరేషన్ చైర్మెన్ రవీందర్ సింగ్ లు నిలుస్తున్నారని,కొంత మంది మిల్లర్లు దోపిడీ దొంగల ముఠాగా ఏర్పడి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సి.ఎం.ఆర్ చెల్లించకుండా బియ్యం తరలిస్తున్నారని,ఇదంతా కొంత మంది రైస్ మిల్లర్లు మంత్రి గంగుల కు బినామీలుగా ఉండి మంత్రి కనుసన్నల్లో దొంగ వ్యాపారం చేస్తున్నారని,గత నెలలో కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ స్వయంగా హుజురాబాద్ లో ఓ రైస్ మిల్లు ను తనిఖీ చేస్తే 5 కోట్ల విలువైన బియ్యం అక్రమాలను వెలికి తీసారని ఆ మిల్లుపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని వెంకటస్వామి ప్రశ్నించారు రైతుల వద్ద నుండి ఐ.కె.పి,మరియు పి.ఏ.సి.ఎస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన వడ్లను బియ్యంగా మార్చేందుకు రైస్ మిల్లర్లకు అప్పగిస్తే అందులో అవినీతి,అక్రమాలు జరుగుతున్నా మంత్రి,చైర్మన్ పట్టించుకోకపోవడం దుర్మార్గం అని,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే బియ్యాన్ని రీ సైక్లింగ్ పేరుతో మిల్లర్లు తిరిగి ప్రభుత్వానికే అందిస్తున్నా వాటిని నియంత్రించే నాధుడే లేడని,రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ కు 3,700 రూపాయలు అప్పజెప్పడానికి ఒప్పుకున్నా వరంగల్ కు చెందిన ఓ ప్రయివేటు దళారి కేవలం 3,100 రూపాయలకే తమిళనాడు కు పంపిస్తామని ఒప్పించి జిల్లా నుండి 2 వ్యాగన్లు,7వేల టన్నులు తరలించినది నిజం కాదా అని వెంకటస్వామి ప్రశ్నించారు. రైస్ మిల్లులలో ఏ రిజిస్టర్, బి రిజిస్టర్,కరెంటు చార్జీలను తనిఖీలు చేస్తే రైస్ మిల్లర్ల అసలు రూపం. బయటపడుతుందన్నారులి

రైస్ మిల్లర్లు తాము నేరుగా రైతుల నుండి కొనుగోలు చేసిన వడ్లనే బియ్యంగా మార్చుకొని తరలించినట్లు చెప్పడం సిగ్గుచేటని ఇంత జరుగుతున్నా పౌరసరఫరాల శాఖా అధికారులు, ఐ. ఏ.ఎస్ స్థాయి అధికారులు(కలెక్టర్) నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం మంచి పరిణామం కాదని,రైస్ మిల్లర్ల అవినీతి,అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని సి.బి.ఐ కి ఫిర్యాదు చేస్తామని,బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో మిల్లులపై దాడులు జరిపి అక్రమాలను వెలికితీస్తామని, దశల వారిగా ఉద్యమిస్తామని వెంకటస్వామి తెలిపారు సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు,బ్రామండ్ల పెల్లి యుగేందర్,ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా నాయకులు నునావాత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో సుమారు వెయ్యి కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

## శంకుస్థాపనలు చేసిన మంత్రి కేటీఆర్



వరంగల్ ( వాయిస్ టుడే): రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు మహానగర పాలక సంస్థ , ఆర్ అండ్ బి, టీఎస్ ఐఐసి, టీఎస్ ఆర్టీసీ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన సుమారు రూ. వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శుక్రవారం నాడు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ జిడబ్ల్యు ఎంసీ ఆధ్వర్యంలో 26.13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 15 ఎమ్మెల్యే సీవీరాజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను, 5 లక్షల తో నిర్మించిన బస్తి దవాఖానను, 60 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన ఎన్ ఐటి జంక్షన్,, జంక్షన్ లను, 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్, మోడ్రన్ ల్యాండ్రోమార్ట్, స్మార్ట్ లైబ్రరీలను ప్రారంభించారు.

ఆర్ అండ్ బి ద్వారా పదికోట్ల రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను మంత్రి ప్రారంభించారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో 56 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను, టి ఎస్ ఐ సి ద్వారా 100 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న ఐటీ టవర్ పనులకు శంకుస్థాపన చేశారు. మడికొండలో 500 మందికి ఉపాధి కల్పించే క్వాడ్రాన్ట్ కంపెనీని ఆయన ప్రారంభించారు 83 కోట్ల రూపాయలతో చేపడుతున్న హనుమకొండ టి ఎస్ ఆర్ టి సి బస్ స్టేషన్ పునరుద్ధరణ పనులకు, బల్దియాక్ ఆధ్వర్యంలో 322 కోట్ల రూపాయల వ్యయంతో టి యు ఎఫ్ ఐ డి సి, స్మార్ట్ సిటీ, జనరల్ ఫండ్ తదితర నిధులతో చేపట్టనున్న భద్రకాళి బండ్ సస్పెన్షన్ బ్రిడ్జ్, మ్యూజికల్ ఫౌంటెన్, ప్లాంటోరియం పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్ అండ్ బి ద్వారా 5 కోట్ల రూపాయలతో నిర్మించే మున్నూరు కాపు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మంత్రి 2 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన రంగంపేటలోని భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. 5 కోట్ల రూపాయలతో పద్మాక్షి రోడ్ వద్ద నిర్మించిన రజక భవనాన్ని మంత్రి ప్రారంభించారు అక్కడే కోటి రూపాయల వ్యయంతో బల్దియా ఆధ్వర్యంలో చేపట్టనున్న ల్యాండ్రోమార్ట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఖిలా వరంగల్ లో జరిగిన సంక్షేమ సభలో మంత్రి 15072 మందికి గృహలక్ష్మి, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు, మైనార్టీ, బిసి బందు, డబల్ బెడ్ రుమాలు, తదితర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు . అందజేశారు. నీటిపారుదల శాఖ ద్వారా 158 కోట్లతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను మంత్రి ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,

ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎంపీ లు శ్రీమతి మలోతు కవిత, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, జెడ్పి చైర్మన్లు డాక్టర్ సుధీరకుమార్, గండ్ర జ్యోతి, పాగాల సంపత్ రెడ్డి, ఎమ్మెల్యే లు నన్నపనేని నరేందర్, అరురి రమేష్, చల్లా ధర్మరెడ్డి, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జయేష్ రంజన్, సిపి ఏవి రంగనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్లు పి ప్రావీణ్య, సిక్త పట్నాయక్ కుడా చైర్మన్ సుందర్ రాజన్,జిడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా, ఉప మేయర్ శ్రీమతి రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, రెవిన్యూ, బల్దియా, పబ్లిక్ హెల్త్, ఎన్ పిడిసిఎల్, ఆర్ అండ్ బి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానానికి చేరుకున్న మంత్రి కేటీఆర్కు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీమతి సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బస్వరాజు సారయ్య, జెడ్పి చైర్మన్లు డాక్టర్ సుధీరకుమార్, ఎమ్మెల్యే లు నన్నపనేని నరేందర్, అరురి రమేష్, చల్లా ధర్మరెడ్డి, సిపి ఏవి రంగనాథ్, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కుడా చైర్మన్ సుందర్ రాజన్, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా, ప్రజాప్రతినిధులు, జిల్లా పార్టీ నేతలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు..



## కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల పక్షమే !

### సిపిఐ రాష్ట్ర నేత రావులపల్లి

భద్రాచలం, అక్టోబర్ 06 ( వాయిస్ టుడే): రాష్ట్రంలో రాజకీయ క్రీడ మొదలైందని అధికార ప్రతిపక్ష పార్టీల రాజకీయ క్రీడలను ప్రజలు గమనించి భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పాలని. ఎన్నికల యుద్ధంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల సమర్థవంతంగా పనిచేయాలి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రాయల రాములు అధ్యక్షతన పట్టణ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాంప్రసాద్ మాట్లాడుతూ భద్రాద్రి నియోజకవర్గ అభివృద్ధిలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది అని. అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత అధికార ప్రతిపక్షాలకు లేదని చిమ్మ చీకట్లు కమ్ముకున్న నియోజకవర్గంలో వెలుగు దారి చూపించింది కమ్యూనిస్టులని చరిత్రను కనుమరుగు చేయటం ఎవరి వల్ల కాదని అన్నారు. ఎన్నికల అప్పుడే అధికార ప్రతిపక్ష పార్టీలకు ప్రజా సమస్యలు గుర్తుకు వస్తాయని కానీ ఎన్నికలు ఉన్న లేకపోయినా ఓట్లు ఉన్నా సీట్లు ఉన్నా లేకపోయినా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల పక్షాన కొట్లాడుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని ప్రభుత్వ పథకాలు ఏమి అధికార ప్రతిపక్ష పార్టీల సొంత పథకాలు కావని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజకీయ క్రీడలను గమనించి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్.సీపీఐ పట్టణ నాయకులు మరెడ్డి శివాజీ.బత్తుల నర్సింహులు. మీసాల భాస్కరరావు. లంకపల్లి విశ్వనాథ్. శివ ప్రసాద్. హిమాం ఖాసీం. జక్కం గోపి. సింగు కోటి.రాజుదేవ నాగరాజు. ఏడుకొండలు. బాబు. మారెడ్డి గణేష్. దానియేలు ప్రదీప్. కొలిపాక శివ. రాయల సాయి కిరణ్. వరరాజు. చెన్నకేసవ.రామలక్ష్మి . వరలక్ష్మి. సుశీల. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

### హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేయించిన మాజీ ఎంపీ పొన్నం... గజమాలలతో ఘన సత్కారం



హుస్నాబాద్:కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా యువ నాయకుడు ముత్యాల మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలకు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్న ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముత్యాల మల్లేష్ యాదవ్ భవిష్యత్తులో మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని, పేద బడుగు బలహీన వర్గాలకుసేవ చేయాలని తెలిపారు. మల్లేష్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకొని యువత దినదినాభివృద్ధి సాధించాలని చెప్పారు. కార్యకర్తలు అభిమానులు నాయకులు సన్నిహితులు శాలువాలు, గజ మాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కేడం లింగమూర్తి,అధ్యక్షులు బంక చందు,కంది తిరుపతిరెడ్డి, ఐలయ్య, చిత్తారి రవీందర్, చిత్తారి పద్మ, చాంద్ పాషా,పులికాశి రమేష్,మల్లయ్య, కాశవేని రవీందర్,బోయిని నరేష్,గట్టు ప్రశాంత్, షాబోద్దీన్,బొమ్మగాని వెంకటేశం గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులే టాప్

## రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్ రావు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 ( వాయిస్ టుడే): శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలో 26 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్ రావు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కి.సి.ఆర్. వచ్చాక తెలంగాణా రాష్ట్రంలో వైద్య రంగం బలోపేతమయ్యిందని, పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలతో పటు, ప్రతి నియోజక వర్గంలో వంద పడకల ఆసుపత్రి, ప్రతి జిల్లాలో వైద్య కళాశాల, హైదరాబాద్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుతో పేదలకు వైద్యం చేరువయ్యిందని అన్నారు. ఇక్కడ నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వసుతాయన్నారు. ప్రభుత్వాసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ మారుమూల ప్రాంతాలలో సైతం చక్కటి వైద్యం అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. బిచ్కుందలో ఇదివరకే డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని తద్వరా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతున్నదని అన్నారు. గత పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న వారే నేడు పోదాం పద ప్రభుయేత్వా దవాఖానకు అనేంత గొప్పగా ప్రభుయేత్వాసుపత్రులను తీర్చిదిద్దామని అన్నారు. నాడు ప్రభుత్వాసుపత్రులల్లో 30 శాతం ప్రసవాలు జరుగగా నేడు 76. 8 శాతం జరుగుచున్నాయని అన్నారు. నాడు 30 ప్రభుత్వ, 70 ప్రైవేట్ ఆసుపత్రులుండగా నేడు 76 ప్రభుయేత్వా, 24 ప్రైవేట్ ఆసుపత్రులున్నాయని, ఇది కి.సి.ఆర్. దక్షతకు నిదర్శనమని అన్నారు. నాందేడ్ లో 40మంది పిల్లలు మూడురోజుల్లో పిట్టల్లా రాలిపోతున్నారని, డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రంలో సూదులు లేవు, మందులు లేవు, గోళీలు లేవని ఎద్దేవా చేశారు. కేంద్రం దేశంలో 157 మెడికల్ కళాశాలలు ఇవ్వగా తెలంగాణకు ఒక్కటి ఇవ్వలేదని అయినా ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలను మంజూరు చేశారని రాబోయే కాలంలో ఏటా 10 వేల మంది డాక్టర్లను దేశానికి అందించనున్నామని అన్నారు. కె.సి.ఆర్. నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అద్భుత ప్రగతి సాగిస్తున్నదని అన్నారు. మంచిగా పనిచేస్తూ ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ మునిసిపాలిటీ, వైద్య రంగం, పరిశ్రమల రంగం, ఐ.టి. తదితర రంగాలలో కేంద్రం ఢిల్లీలో లో అవార్డులు ఇచ్చి గాలిలో తిడుతున్నారని అన్నారు. సేతనికంగా ఉండే .కె సి.ఆర్. కు తెలంగాణ పట్ల ఉన్న అవగాహన, టూరిస్ట్ నాయకులకు ఉండదని, పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించాలని అన్నారు. ఈ రోజే సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకం రాష్ట్రమంతటా ప్రారంభించామని, 20 లక్షల మంది పేద విద్యార్థులకు ఏంటో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషద్ చైర్ పర్సన్ డఫెదర్ శోభ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎం.పి. బీబీపాటిల్, శాసనసభ్యులు హనుమంతు షిండే, వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి కె టీ ఆర్

వరంగల్ ( వాయిస్ టుడే): ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపులు ఎన్నో రోజుల ఎదురు చూస్తున్న చిరకాల స్వప్నం మున్నూరు కాపు భవననిర్మానానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె టీ ఆర్ శుక్రవారం నాడు మున్నూరు కాపు అతిరథ నాయకుల మధ్య శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మున్నూరు కాపు భవన్ నిర్మాణానికి స్థానిక శాసన సభ సభ్యులు ప్రభుత్వ విఫ్ దాస్యం వినయ భాస్కర్ ఐదు కోట్ల యాభై ఐదు లక్షలు ప్రభుత్వం ద్వారా సంఘభవన నిర్మాణానికి మంజూరు చేయించి అనంతరం శుక్రవారం రోజు రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వారి చేతుల మీదుగా భూమిపూజ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమములో ఎం పి వద్దిరాజు రవిచంద్ర, జిల్లా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్, మంత్రి సత్యవతి రాథోడ్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు కటకం పెంటయ్య రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, గౌరవ అధ్యక్షులు గైనేని రాజన్, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, కనుకుంట్ల రవికుమార్, పాటి శ్రీనివాస్ పాల్గొన్నారు .

## భద్రాద్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా మిల్టన్



భద్రాచలం, అక్టోబర్ 06 ( వాయిస్ టుడే): కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భద్రాచలం కు ప్రిన్సిపాల్ గా డాక్టర్. కె.జాన్ మిల్టన్ పదోన్నతి పొందారు మిల్టన్ గారు గతంలో ఖమ్మం ఎస్.ఆర్.బి.జీ.ఎన్.అర్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ హిస్టరీ గా పని చేసినారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతరక సిబ్బంది విద్యార్థులు నూతన ప్రిన్సిపాల్ గారికి మర్యాదపూర్వక అభినందనలు తెలియజేసినారు.

## ఏఐటియుసి భద్రాచలం పట్టణ కన్వీనర్గా రాయల రాములు ఎన్నిక !



భద్రాచలం, అక్టోబర్ 06 (వాయిస్ టు డే ) ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ భద్రాచలం పట్టణ కన్వీనర్ గా రాయల రాములు ను ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం లో జరిగిన ఏఐటీయూసీ విస్తృత సమావేశం లో ఈ ఎన్నిక జరిగినట్లు ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మారెడ్డి శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. కో కన్వీనర్ గా లంకపల్లి విశ్వనాథ్, కన్వీనింగ్ కమిటీ సభ్యులు గా గుంజ చెన్నకేసవ, బైరు వరలక్ష్మి, జక్కం గోపి, రమేష్, పులమ్మా, బత్తుల నర్సింహులు, చిట్టిమల్ల అనిల్ ఎన్నుకున్నారు.

## ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న గంజాయి పట్టివేత



భద్రాచలం, అక్టోబర్ 6 (వాయిస్ టుడే) భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం నాడు ఉదయం ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద పివిఎన్ రావు ఎస్సై , పోలీస్ సిబ్బంది సాధారణ తనిఖీలు చేస్తుండగా తమిళనాడు రాష్ట్రం కు చెందిన ముగ్గురు జగదీష్, పచియపన్ఏ విష్ణు మరియు వినోత్ కుమార్ లు మూడు బ్యాగ్ లలో 20 కిలోల గంజాయినీ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోగల మాల్కన్నగిరి పరిసర ప్రాంతాలలో కొనుగోలు చేసి తమిళనాడు లో అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా ముగ్గురిని పట్టుకోవడం జరిగింది. తమిళనాడుకు చెందిన మృగన్ అను వ్యక్తి యొక్క ఆదేశాల మేరకు మల్కాన్గిరికి చెందిన అఖిల్ అను వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లుగా ఈ ముగ్గురు ఒప్పుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ 4 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.

## బతుకమ్మ చీరల పంపిణీ చేసిన చించోడు అభిమన్యు రెడ్డి



జడ్చర్ల రాజాపూర్ (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దసరా పండగ కానుకగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగానే ఎమ్మెల్యే డా”సి. లక్ష్మారెడ్డి ఆదేశాలనుసారం శుక్రవారం రాజాపూర్ మండలంలోని ఉమ్మడి దొండ్లపల్లి సెగ్మెంట్ బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో కుత్నేపల్లి-బోడగుట్ట చోక్కంపెట్ , దొండ్లపల్లి రాఘవపూర్ , కొర్రతండా, పై గ్రామాలలో ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ మరియుగ్రామాలలో క్రీడా కారులకు స్పోర్ట్స్ కిట్స్, స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యానాయక్, చోక్కంపెట్ సర్పంచ్ కృష్ణయ్య, రాఘవపూర్ సర్పంచ్ శ్రీనివాస్, కొర్రతండా సర్పంచ్ హన్యా నాయక్, దొండ్లపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, ఉప సర్పంచ్లు రాజు నాయక్, బోయనిలమ్మ, యాదమ్మ, ప్రియాంక చిరంజీవి, వార్డు మెంబెర్స్, గ్రామ కో ఆప్షన్స్ మెంబెర్స్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 7 అక్టోబరు, 2023



## జడ్చర్లలో అంబేద్కర్ కళాభవన్ ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్ (వాయిస్ టుడే)బీ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, స్వరాష్ట్రంలో దళితులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు . జడ్చర్ల పట్టణంలో నిర్మించిన నియోజకవర్గ అంబేద్కర్ కళాభవన్ ను ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దళితుల ఆర్థిక అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు వారి జీవితాల్లో పెను మార్పులు తీసుకొస్తుందని అన్నారు. ఇలాంటి పథకం దేశంలో మరెక్కడా లేదన్నారు. దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామని అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ కొంగల్ యాదయ్య, జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , నాగిరెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల(వాయిస్ టుడే) పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో(బాలికలు) సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం ని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం తో తరగతి గదిలో ఆకలి.నివారించడం పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం,విద్యార్థుల ఆరోగ్యం %ు% పెరుగుదలను మెరుగుపరచడం,విద్యార్థుల నమోదు పెంచడం, డ్రాపౌట్ రేటును తగ్గించడం, సాంఘీకరణను మెరుగుపరచడం ముఖ్య లక్ష్యమని వారు తెలిపారు.ఈ పథకం ద్వారా 1వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న 20 లక్షలకు పైగా విద్యార్థులు లబ్ది పొందుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం పేద పిల్లలకు వరమని చెప్పారు.దేశంలో ఇలాంటి అల్పాహార పథకం ఎక్కడాలేదన్నారు. ఇంగ్లిష్ మీడియంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. వెయ్యి గురుకులాలు ఉన్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఆడపిల్ల చదువుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ,వైస్ చైర్మన్ రేవూరి విజయ్ పాల్ రెడ్డి, కౌన్సిలర్లు,ఎంపిపి స్వర్ణలత, డి.పి. ఓ జగదీష్,ఆర్డీవో శ్రీనివాస్,ఎం.ఈ. ఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## కోదాడకు రెండు కోర్టులు మంజూరు

కోదాడ: అక్టోబర్6 (వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా కోదాడ కు ప్రస్తుతమున్న 2 కోర్టులకు అదనంగా మరో 2 కోర్టులు మంజూరయ్యాయి. ఈ మేరకు న్యాయ శాఖ నుండి శుక్రవారం జీ ఓ 60 ను వెలువరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 59 నూతన కోర్టులు ఏర్పాటు చేస్తుండగా కోదాడలో ప్రస్తుతమున్న 2 కోర్టులకు అదనంగా మరో 2 కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం కోదాడ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లు వుండగా, తాజాగా సీనియర్ సివిల్ జడ్జి, 2 అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరయ్యాయి. కోదాడ కు నూతనంగా 2 కోర్టుల మంజూరు పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున రావు, సెక్రటరీ సాధు శరత్ బాబు, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తమ హర్షం వ్యక్తం చేశారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులు స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు.కొత్త కోర్టుల ఏర్పాటు తో నియోజకవర్గ ప్రజలకు, కక్షి దారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వారు అన్నారు. నూతన కోర్టుల ఏర్పాటులో కోదాడ ఎంఎల్ఏ మల్లయ్య యాదవ్, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ల సహకారం మరువలేనిదని అన్నారు. వారి కృషి వల్లనే కోదాడలో నూతన కోర్టుల ఏర్పాటు జరుగుతున్నదని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే కోర్టు ల ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ

కోదాడ/నడిగూడెం,అక్టోబర్ 6: నడిగూడెం మండలం బృందావనపురం కరివిరాల గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఇంటి స్థల పట్టాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం ఎంపీపీ ఏతాకుల జ్యోతి మధుబాబు,స్థానిక ప్రజాప్రతినిధులు నడిగూడెం సింగల్ విండో చైర్మన్ పుట్టా రమేష్ , రామచంద్రపురం సింగల్ విండో చైర్మన్ గోసుల రాజేష్ , వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధి, సంక్షేమ పథకాలలో అమలులో తెలంగాణ భేష్

### రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమల, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కెటిఆర్

వరంగల్ (వాయిస్‌టుడే): వరంగల్(తూర్పు) నియోజకవర్గం లో శుక్రవారం నాడు నిర్వహించిన సంక్షేమ సభలో రాష్ట్రమంత్రి కే టీ ఆర్ మాట్లాడుతూ పథకాల అమలులో నియోజక వర్గ పురోగతిని ప్రశంసిస్తూ వివిధ పథకాల క్రింద 15072 మందికి లబ్ది.అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు భేష్ అని రాష్ట్ర పురపాలక, ఐటీ,పరిశ్రమల, పట్టణాభివృద్ధి మంత్రి కే టీ ఆర్ అన్నారు. వరంగల్ జిల్లా లోని వరంగల్ (తూర్పు) నియోజక వర్గ ఖిల్లా వరంగల్ మైదానం లో ఏర్పాటు చేసిన సంక్షేమ సభకు మంత్రి ముఖ్య అతిథి గా హాజరైన అనంతరం అయన ప్రసంగిస్తు వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి లో 15,072 మందికి వివిధ సంక్షేమ పథకాల కింద సంక్షేమ ఫలాలు అందించామని, బి ఆర్ ఎస్ అంటేనే సంక్షేమం అని, పేదవాళ్ల కళ్ళల్లో ఆనందం చూడడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో ఎన్నో వినూత్న సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం మాత్రమే ప్రకటించిందని, దివ్యాంగులకు దేశంలో ఏ ప్రభుత్వం ప్రకటించని విధం గా రూ .4,106 పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అయన అన్నారు. విప్లవాత్మక పథకాలు, చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టాలంటే నాయకులలో తెగింపు, తెగువ ఉండాలని, అలాంటి గొప్ప నాయకుడు కే.సి.ఆర్ అని, దేశ స్వాతంత్ర్య అనంతరం 76 ఎండ్లలో ఎవరు ప్రవేశపెట్టని విధంగా విప్లవాత్మక పథకాలు అమలు చేసి దేశానికే ఆదర్శం గా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు అందజేయడం జరుగుతున్నదని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ వివక్ష లేని సమాజాన్ని ఆర్థిక ,అసమానతలను తొలగించాలని, దళితులు ఆర్థిక స్వావలంబన కలిగించడానికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మైనారిటీ ,బిసి బందుతో పాటు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న రైతులకు పంట నష్టం పరిహారం అందించడం జరిగిందని,ఆడపిల్ల కు పెళ్లి చేయాలంటే ఆర్థిక భారం తో కూడుకున్నదని తలచి ఆర్థిక భారంతో సతమతమవుతున్న పేదింటి కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని, వరంగల్ తూర్పు నియోజకవర్గం లో 731 మంది కళ్యాణ లక్ష్మి, 44 మంది షాదీ ముబారక్ లబ్ధిదారులకు లక్ష నూట పదహారు రూపాయలు అందజేయడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల 50వేల మంది ఆడపిల్లల పెళ్లిళ్ల చేసిన మేనమామగా ముఖ్యమంత్రి కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతారని, వరంగల్ (తూర్పు)నియోజక వర్గం లో 2,200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదవారికి అండగా నిలవడం జరిగిందని,

సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుక్కొలేని పరిస్థితిలో ఉన్నవారికి వారి ఆర్థిక పరిస్థితి అవసరం దృష్ట్యా గృహలక్ష్మి లబ్ధిదారులు 3 వేల మంది లబ్ధిదారులకు ఒక్కో కుటుంబానికి రూ. 3 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నదని, నియోజక వర్గం లో 3100 మందికి జీవో ఎం.ఎస్ నెంబర్ 58,59 క్రింద పట్టాలు పంపిణీ చేయడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది లబ్ధిదారులకు ఈ పథకం ఆదర్శం గా నిలవడం జరిగిందని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో స్థానిక శాసనసభ్యులు విశేష కృషి చేస్తున్నరని మంత్రి శాసన సభ్యులు నరేందర్ ను ఈ సందర్భంగా అయన అభినందించారు. ఈ సందర్భం గా వరంగల్ (తూర్పు) శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్, కేటీఆర్ సహకారంతో ప్రజా పనులు చేస్తున్నామన్నారు. ప్రజలు ఆదరించి అభిమానించి ఈ సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి,ఎంపీలు పసునూరి దయాకర్, మలోతు కవిత,వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య , మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు మౌలానా, బొల్లం సంపత్ కుమార్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన పెరుకారి శ్రీధర్ రావు



హన్మకొండ: జిల్లా మున్నూరు కాపు సంఘ భవనం (అలంకార్ జంక్షన్ నందు) ఐదు కోట్ల 55 లక్షల రూపాయల మున్నూరు కాపు నూతన భవనము నిర్మాణం శంకుస్థాపన చేయుటకు నగరానికి వచ్చిన మంత్రివర్యులు కేటీఆర్ కి పశ్చిమ MLA ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కి మున్నూరు కాపు సంగం పక్షాన కృతజ్ఞతలు తెలిపిన పెరుకారి శ్రీధర్ రావు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దాస్యం వినయ్ భాస్కర్ ప్రభుత్వ చీఫ్ విప్ తెలంగాణ మునురుకాపు సంఘం రాష్ట్ర కొండ దేవయ్య కన్వీనర్ పుట్టెం పురుషోత్తం రావు డాక్టర్ హరి రమాదేవి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య గౌరవ అధ్యక్షులు గైనేని రాజన్ వరంగల్ పశ్చిమ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్ రాష్ట్ర కార్యదర్శి పెరుకారి శ్రీధర్ కంభంపాటి కుమారస్వామి పార్టీ శ్రీనివాస పూజారి సత్యనారాయణ మాందాటి మనోజ్ కుమార్ మాడిశెట్టి వరుణ బక్కి రాజ్ కుమార్ భూపాలపల్లి అధ్యక్షులు పెండేల సంపత్ వరంగల్ అధ్యక్షులు దామరశెట్టి ఉత్తరయ్య కామిశెట్టి కోటేశ్వరమ్మ తూర్పు కోఆర్డినేటర్ పోతు కుమారస్వామి వేల్పుల మోహన్ రావు హనుమకొండ మున్నూరు కాపు సంఘం 23 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా నాయకులు పట్టణ నాయకులు మహిళా మణులు పాల్గొన్నారు.



## కోదాడలో గెలిచేది నేనే...

### మాజీ ఎమ్మెల్యేపద్మావతి

కోదాడ/నడిగూడెం, అక్టోబర్ 6( వాయిస్ టుడే ప్రతినిధి) నడిగూడెం మండలం, వల్లాపురం , సిరిపురం, రామచంద్రపురం,గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గడప గడపకు 6 గ్యారెంటీల ప్రచారం కార్యక్రమంలో కోదాడ మాజీ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో నేనే గెలవబోతున్నట్లు అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నడిగూడెం మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



కోదాడ/నడిగూడెం, అక్టోబర్ 6(వాయిస్ టుడే ప్రతినిధి): నడిగూడెం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశ0 నేడు ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యాతాకుల జ్యోతి మధుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఇట్టి సమావేశానికి స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరవుతున్నందున మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు , సహకార పరపతి సంఘం అధ్యక్షులు సంబంధిత శాఖల అధికారులు వారికి సంబంధించిన శాఖల పూర్తి సమాచారంతో శాఖ అధికారులు మాత్రమే హాజరుకావాలని కోరారు.

## దళిత బంధు గృహలక్ష్మి పథకాలకు మరోసారి దరఖాస్తులు చేసుకోండి

### పేదల కోసం దళిత బంధు గృహలక్ష్మి పథకాలకు ప్రభుత్వ మరో అవకాశం.



### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ ,అక్టోబర్6 (వాయిస్ టుడే ప్రతినిధి) : దళిత బంధు, గృహలక్ష్మి పథకాలకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు మరో అవకాశం ప్రభుత్వం కల్పించిందని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాలకు చెందిన వారు ఎంపీడీవో కార్యాలయంలో పట్టణ ప్రాంతం వారు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు ప్రభుత్వం పేదల కోసం ప్రత్యేకంగా ఈ అవకాశం కల్పించిందన్నారు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ దళిత బంధు గృహలక్ష్మి పథకాలు అందిస్తామన్నారు.

## కోదాడ టికెట్టు పందిరి నాగిరెడ్డికి ఇవ్వాలి.



కోదాడ, అక్టోబర్6 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ నుంచి కోదాడ అసెంబ్లీ టికెట్ , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,విద్యావేత్త పందిరి నాగిరెడ్డికి ఇవ్వాలని శుక్రవారం కోదాడ నియోజకవర్గం నుండి భారీగా కార్యకర్తలు హైదరాబాద్ గాంధీ భవన్ కి ,రేవంత్ రెడ్డి యువసేన నాయకులు భారు వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో, తరలి వెళ్లారు. పందిరి నాగిరెడ్డికి కోదాడ టికెట్ ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని వారు కరాకండిగా చెప్పారు.

## రామేశ్వర్ పల్లిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06 ( వాయిస్ టుడే): మండలంలోని రామేశ్వర్ పల్లి లో శుక్రవారం ఒక కోటి 51 లక్షల 75 వేల రూపాయల నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను ఎంపీపీ గాల్ రెడ్డితో కలసి సర్పంచ్ పోతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ఆయనకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమృతా రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ రామచంద్రం,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అనంత్ గౌడ్, నాయకులు కందడి బాల్ రెడ్డి, పైతరి స్వామి, మద్ది ప్రమోద్, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06 ( వాయిస్ టుడే): మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో శుక్రవారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న దేశం కోసం చేసిన సేవలు మరువలేనివని, ఆయన విగ్రహాన్ని జిల్లాలోని గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ చేపూరి రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ వచ్చేలోపే జీవన భృతి ఇవ్వాలి

**లేనియెడల మంత్రులను, ఎమ్మెల్యేలను బీడీ కార్మికులు అడ్డుకుంటారు**

**బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 (వాయిస్ టుడే) : ఎన్నికల కోడ్ వచ్చేలోపే, బీడీ కార్మికులకు అందరికీ 2016/-రూ,ల జీవన భృతి ఇవ్వాలి, లేని ఎడల బీడీ కార్మికులు మంత్రులను,ఎమ్మెల్యే లను అడ్డుకోవాలి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ బీడీ కార్మికుల కు పిలుపునిస్తున్నామని బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు అన్నారు. శుక్రవారం నిజామాబాదు జిల్లా కేంద్రం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో బీడీ పరిశ్రమ లో పనిచేయు ,బీడీ కార్మికులకు, ప్యాకర్లకు, బట్టి, చటన్, టేకేదార్, మునీమ్ తదితరులకు అందరికీ 2016,రూ,ల జీవన భృతి ఇస్తామని వాగ్దానం చేశారని, ఈ రోజు వరకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయలేదు.

ఇప్పటికీ వరకు తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,ఆద్వర్యంలో దశల వారీగా వివిధ రూపాల్లో ఆందోళన చేసిన, సెప్టెంబరు 15,న ఛలో హైదరాబాద్ నిర్వహించిన ఈ ప్రభుత్వం,దిగి రాలేదు, ఇప్పటికీ క్తైన తక్షణమే ఎన్నికల కోడ్ రాక ముందే,బీడీ కార్మికుల అందరికి 2016/-ల జీవన భృతి ఇవ్వాలని లేని పక్షంలో గ్రామంలో కి వచ్చే మంత్రుల ను ఎమ్మెల్యే,ను నిలదియలని,ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు. 2010,సంవత్సరంలో బీడీ కార్మిక సంఘం సమ్మె పోరాటం ద్వారా అనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 41,జిఓ,ఇవ్వడం జరిగింది, ఈ 41,జిఓ అమలు చేయకుండా,81,జిఓ తేవడం ద్వారా బీడీ కార్మికులకు తీరాని అన్యాయం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం లో తెరాస,ప్రభుత్వం వచ్చిన వెంటనే 41,జిఓ ప్రకారం బీడీ కార్మికులకు వేతనాలు ఇప్పి ఇస్తామని చెప్పి న ప్రభుత్వం ఈ రోజు వరకు తెరాస, ప్రభుత్వం కార్మికుల కు ఇప్పించాలేదు, కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై ఆంక్షలు, కోప్టా చట్టం, జి ఎస్ టి,పెట్టడం ద్వారా బీడీ పరిశ్రమ లో పనిచేయు కార్మికుల కు ఉపాది లేక నేలలో 10,రోజు లు కూడా పనిలేదు, ఇప్పటిక్తై ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేయకుంటే బీడీ కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, నిజామాబాదు జిల్లా నాయకులు, సైయ్యద్,మొర వేణు, జి,గంగాదర్, సాయిబాబాస్వరూప, జమున, మాధురి, గోరేబీ, స్రవంతి, భారతీ,సరిత,బాల శ్రీ, విమలత, బాగ్య, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## బిచ్కుందలో 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన చేసిన మంత్రి వర్యులు హరీష్ రావు

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలంలోని 100 పడకల ఆసుపత్రిని శుక్రవారం రోజున 26 కోట్ల నిధులతో ఆర్థిక ఆరోగ్యవైద్య మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు శంకు స్థాపన చేసిన తదంతరం బండయాప్ ఫంక్షన్ హాలో సభ ఏర్పాటు కార్యక్రమంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో ఎంత అభివృద్ధి చెందిందో తెలంగాణ ప్రాజలు గమనిస్తున్నారు కావున వచ్చేఅసెంబ్లీ ఎన్నికలో జుక్కల్ శాసనసభ్యులు హన్మంత్ శిందేను భారీ మెజార్టీతో గెలిపించలని అన్నారు. అదేవిదంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతిపక్షం ఓర్వలేక ప్రజాలను తప్పుదరి పాటిస్తున్నారాని పేర్కొన్నారు ఏదేమైయినా ఈ సారి హ్యాట్రిక్ విజయం బిఆర్ఎస్ సాధిస్తుంది రాస్రంలో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పటేల్, ఎమ్మెల్యే హన్మంత్ షిండే, దాఫెధర్ శోభ రాజు, నియోజకవర్గం పార్టీ అధ్యక్షులు ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యమైన సీడ్ వాడండి అధిక లాభం పొందండి

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 6 ( వాయిస్ టుడే ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రం లో శుక్రవారం నాడు అధిక లాభాలు కావాలంటే నాణ్యమైన విత్తనాలను వాడాలని కావేరి రీజినల్ మేనేజర్ రవీందర్ రెడ్డి అన్నారు. పిట్లం మండలంలోని రైతులు మొక్కజొన్న కావేరి సీడ్ వాడినట్లయితే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. పిట్లం మండలంలోని మార్దండ గ్రామంలో కావేరి సీడ్ వేసిన రైతుల పంట పొలాలను ఇతర రైతులకు చూపిస్తూ అవగాహన కల్పించారు. కావేరి సీడ్ 8322 ,8333 సెల్ మాక్స్ వాడినట్లయితే రైతులు లాభాల బాటలు పడుతున్నారని ఆయన సూచించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితులకైనా అనుగుణంగా రైతులకు లాభాలు ఇచ్చే ఏకైక మొక్కజొన్న పంట అంటే కావేరి అని ఆయన కొనియాడారు. నాణ్యత లేని కంపెనీల విత్తనాలను వాడి మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు తిమ్మానగర్ తండా , మారదండ , అంతర్గాం , కారేగాం, గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో వచ్చారు. యాసంగి సీజన్లో రైతులు మొక్క జొన్నతొ పాటు అన్ని రకాల విత్తనాలను నాణ్యంగా కావేరి సంస్థ అందిస్తుందన్నారు. ఆరుతడి పంటలపై రైతులు ముగ్గు చూస్తే తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం వస్తుందని ఆయన కోరారు. ఈ సమావేశంలో కల్కి సాయి ట్రేడర్స్ యజమాని ఉడుగుల సంతోష్ కుమార్, కావేరి సీడ్స్ సూపర్వైజర్స్ నవీన్, సంతోష్ , రాజేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ భాస్కరరావుకి కీనోట్ స్పీకర్గా అమెరికా ఆహ్వానం



వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ నగరానికి చెందిన ప్రముఖ డాక్టర్ మార్త భాస్కరరావుకి కీనోట్ స్పీకర్ గా అమెరికా ప్రభుత్వం ఆహ్వానించింది. డాక్టర్ మార్త భాస్కర్ రావు వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన డాక్టర్ భాస్కర్ రావు తిరుపతి విమ్స్ హాస్పిటల్ రిటైర్డ్ ప్రొఫెసర్గా తిరుపతికి చెందిన సుమన అనార్టికల్ హాస్పిటల్ చైర్మన్ గా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. డాక్టర్ భాస్కర్ కు డల్లాస్, టెక్సాస్ అమెరికా నందు ఈనెల 7 మరియు 8 తేదీలలో జరుగు తపస్ టెక్సాస్ ఆయుర్వేదిక్ ప్రొఫెషనల్ అసోషియేషన్ వారిచే నిర్వహించబడుతున్న వేదమేల 2023 అంతర్జాతీయ సదస్సు కీనోట్ స్పీకర్ గా ఆహ్వానం అందింది అమెరికాలోని 200 మందికి పైగా ఆయుర్వేదిక్ ప్రొఫెషనల్ డాక్టర్స్ హాజరయ్యే ఈ సదస్సులో ప్రస్తుత ఆధునిక పరిస్థితులలో ఆయుర్వేదం యొక్క విశిష్టత దీర్ఘకాలిక వ్యాధులు దాని ఆవశ్యకత పై డాక్టర్ భాస్కర్ ఈ సదస్సు లో ప్రసంగిస్తారు. తపస్ అమెరికా అధ్యక్షురాలు వైద్య ధనకులకర్ణి చే ఈయనకు ఆహ్వానం అందింది డాక్టర్ మార్త భాస్కరరావు ఇంతకుముందు ఆస్ట్రేలియా, జపాన్, శ్రీలంక ,లండన్ నగరాలలో వివిధ రీసెర్చ్ పేపర్స్ ను పంపించి ప్రసంగించడం జరిగింది డాక్టర్ భాస్కర్ మొలలవ్యాధులలో మరియు ఫిస్టులా వ్యాధులలో క్షార సూత్ర విధానంలో 10, వేలకు పైగా క్షారసూత్ర సంబంధిత ఆపరేషన్ చేయడం జరిగింది. ఈయన రాసిన క్షార సూత్ర జలగల ఆయుర్వేద వైద్యంలో మరియు ఆంగ్లంలో మొలల వ్యాధిపై ఈయన రాసిన పుస్తకం బహుళ ప్రాచుర్యం పొందడంతో పాటుగా ఆయుర్వేద వైద్య విద్యార్థులకు రెఫరల్ పుస్తకాలు ఎంతోగానో అవి ప్రాచుర్యం పొందాయి. డాక్టర్ భాస్కర్ రిటైర్మెంట్ తర్వాత మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ భారత ప్రభుత్వం నిర్వహింపబడు గురు శిష్య పరంపరలో గురువుగా ఉంటూ ప్రతి సంవత్సరం ముగ్గురు వైద్య విద్యార్థులకు ఫెలోషిప్ ఇచ్చి అర్హతను సాధించారు.

## పేదల సంక్షేమం, మనకరణ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడేవి స్వచ్ఛంద సంస్థ

బోధన్ (వాయిస్ టుడే): ఎల్లప్పుడూ పేదల సంక్షేమం, మనకరణ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడేవి స్వచ్ఛంద సంస్థలేనని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పిల్లలకు కిట్ బ్యాగులో, రాత పుస్తకాలు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా 120 దేశాలలో లయన్స్ క్లబ్ సేవలు అందిస్తుందని అన్నారు. పకృతి విపత్తుల ఏమి జరిగినా, ప్రాణ ఆస నష్టాలు జరిగిన ముందుండేవి లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ లేనని అన్నారు. బాలిక విద్యపై అందరూ చైతన్యవంతులు కావాలని సూచించారు. బాలికలు ఉన్నతలు చదువులు చదివితే తమ కుటుంబాలు బాగుపడతాయి అన్నారు. ప్రిన్సిపల్ సుహాసిని రెడ్డి, విశ్రాంత మున్సిపల్ శ్రీనివాసరావు, అధ్యక్ష కార్యదర్శులు మెర్సీ, కదం ప్రకాష్ రావు, సూర్యనారాయణ, రెడ్ క్రాస్ అసోసియేట్ అధ్యక్షుడు, శ్రీనివాస్, మనోజ్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



## ఒకే ఇంట్లో ముగ్గురికి పోలీస్ కొలువులు



కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 6 ( వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం షేఖపూర్ గ్రామంలో ఒకే ఇంట్లో ముగ్గురు అన్నదమ్ములు పోలీసు శాఖలో కొలువులు సాధించారు. సక్పాల్ సురేష్, అనిత వీరికి ముగ్గురు సంతానం,సతీష్ , సచిన్, నితిన్ కాగా తల్లిదండ్రులు ఆర్థికంగా కడు పేదరికం లో ఉన్న కానీ తన పిల్లల భవిషత్తు కోసం చక్కటి ప్రణాళికతో వారి చదువులకై ప్రోత్సహించడం తో మొక్కవోని ధైర్యంతో పేదరికాన్ని జయించి ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పోలీసు శాఖ లో సివిల్, ఎఆర్, బెటాలియన్ విభాగాలలో ఎంపికై ఈతరం యువతకు ఆదర్శనంగా నిలిచినందుకు గ్రామస్తులు, మండల ప్రజలు, బందు మిత్రులు దేవిదాస్ సక్పాల్, పండరి సక్పాల్, కాటమోడే ఆకాష్, సంజీవ్, గౌతమ్, తదితరులు గ్రామ పెదాలు గ్రామ స్తులు అభినందిచారు.

## దళిత బందును, బీఆర్ఎస్ నాయకుల బంధుగా మార్చారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06 ( వాయిస్ టుడే): దళిత బందును బీఆర్ఎస్ నాయకుల బంధుగా మార్చారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకాన్ని అధికార పార్టీ నాయకులు తమ పార్టీ నాయకులకు మాత్రమే అందజేస్తున్నారని, దళిత బంధు నిరుపేదలైన దళితులను గుర్తించి అందులో అర్హులకు అందించకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే అందిస్తున్నారని, దీనితో నిరుపేద దళితులు నిరుపేదలు గానే మిగిలిపోతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దళిత బంధు ద్వారా లబ్ధి పొందిన అనర్హులను గుర్తించి డబ్బులను రికవరీ చేస్తామన్నారు. గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి నిరుపేదలైన దళితులను గుర్తించి దళిత బంధు అందించాల్సింది పోయి, భూమితో పాటు బంగ్లాలు ఉన్నవారికి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు నౌశిక్ లాల్ నాయక్, కామారెడ్డి ఓ బి సి పట్టణ అధ్యక్షుడు కడెం ప్రవీణ్, ఆరేపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి ఉన్నారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**ఏఎస్పీ రౌడీ షీటర్ లకు కౌన్సెలింగ్**

భద్రాచలం,అక్టోబర్ 06 (వాయిస్ టు డే ) ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ డా .వినీత్ ఆదేశాల మేరకు

భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానికంగా నివసించే పలువురు రౌడీ షీటర్లకు శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాం ఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారి పై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన వెల్లడించారు. వివిధ నేరాలలో రౌడీ షీట్లుగా ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని, ఒకవేళ లా అండ్ ఆర్డర్ కు అంతరాయం ఏర్పడే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీ డీ యాక్ట్ లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, టౌన్ ఎస్ఐ లు మధు ప్రసాద్, పీ వీ ఎన్ రావు పాల్గొన్నారు.



## రామయంపేట పట్టణ కాంగ్రెస్లో రాజీనామాల పర్వం

రామయంపేట : కంటారెడ్డి తిరుపతి రెడ్డి కి మద్దతుగా ఈరోజు రామయంపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రాథమిక సభ్యతానికి మరియు పార్టీ పదవులకు రాజీనామా చేయడం జరిగింది గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి.. కష్ట కాలంలో కార్యకర్తలను పార్టీని కాపాడిన నాయకుడు తిరుపతి రెడ్డి ... వారికి జరిగిన నష్టానికి చింతిస్తూ బరువెక్కిన గుండెతో రాజీనామా చేసిన రామాయంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల యాదగిరి , కౌన్సిలర్ బొర్ర అనిల్ , మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు రొయ్యల హరీష్,, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు మధు గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ సతీష్ సాగర్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంట రాకేష్,, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మద్దూరి భానుచందర్,, తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహార పథకం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరం

**జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే... జడ్పీ చైర్మన్ దాపేధర్ శోభ రాజు**

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రం లోని బోయవాడ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన అల్పార కార్యక్రమాన్ని ఎమ్మెల్యేతో పాటు జడ్పీ చైర్మన్ దాపేదర్ శోభ రాజు, కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని కొనియాడారు. ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులకు టిఫిన్ అల్పాహారం రోజుకు విధంగా పెట్టే విధంగా సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో మునగ చెట్టు, కరివేపాకు చెట్టు, నిమ్మ చెట్టు, పెంచాలని సూచించారు. ఏజెన్సీ నిర్వాహకులు ఏలాంటి ఆక్రమాలకు పాల్పడకుండా విద్యార్థులకు నాణ్యమైన అల్పారాన్ని అందించాలని కోరారు. మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులకు బిల్లులు పాతవి కొత్తవి వెంబడే అందిస్తామని ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. విద్యార్థులతో ఎమ్మెల్యే, జెడ్పి చైర్మన్, కలెక్టర్, అల్పాహారాన్ని భుజించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ విజయ శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ రెహమాన్, ఉప సర్పంచ్ ఇబ్రహీం, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దాసరి రమేష్, నాయకులు అన్నారం వెంకట్రామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, నర్స గౌడ్, శశిధర్, ఎంఈఓ దేవి సింగ్, ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఉపాధ్యాయ బృందం, నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ: మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే) ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

శు క్రవారం కరీంనగర్ జిల్లా రూరల్ మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ లతో కలిసి సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. మొదటగా పిల్లలతో ముచ్చటించిన మంత్రి అనంతరం వారికి ఇడ్లీ, వడ, ఉప్మా, బోండా, రెండు రకాల చట్నీలను అందించి వారితో సహపంక్తి అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ..పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల



ద్వారా చదువుపై ఏకాగ్రతను పెంచే బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించే దిశగా సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని మొగ్దుంపూర్, వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాలలను రానున్న రోజులలో వ్యవసాయ యూనివర్సిటీలుగా అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలను తెలియజేసి, 798 మహిళకు బతుకమ్మ చీరలను, యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ లను అందజేశారు. మొగ్దుంపూర్ గ్రామం నుంచి కానిస్టేబుల్ గా ఎంపికైనా 9 మందిని మంత్రి శాలువాతో సత్కరించి వారిని అభినందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ.. మొదటగా జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో ప్రతి నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున జెడ్పీహెచ్ఎస్ మొగ్ధంపూర్, హుజురాబాద్, గంగాధర (బాలుర), మానకొండూర్ (బాలికల) పాఠశాలలో పథకాన్ని ప్రారంభించడం. జరుగుతుందని, దసరా సెలవుల తర్వాత అన్ని పాఠశాలల్లో పథకం ప్రవేశపెడతామని తెలిపారు. పథకానికి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేలా ప్రతి మండలానికో ప్రత్యేకాధికారిని నియమించి ఖచ్చితమైన క్వాలిటీ భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ కనుమల్ల విజయ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డీఓ కే.మహేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, ప్యాక్స్ చైర్మెన్ శ్యాం సుందర్ రెడ్డి, తహసీల్దార్ నవీన్, ఎంపీడీఓ దివ్యదర్శన్, ఎంపీటీసీ పుష్ప, సర్పంచ్ జక్కని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# 549 ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో విద్యలో ఏకాగ్రత మెరుగు

ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్6(వాయిస్ టుడే) శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్ లోని ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

అప్పర్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వయంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు టిఫిన్ వడ్డించి వారితో కలిసి టిఫిన్ చేశారు. టిఫిన్ నాణ్యత, రుచిపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నచ్చిన టిఫిన్ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు పిల్లలు ఉదయమే పాఠశాలకు వచ్చి చేతులు మంచిగా శుభ్రం చేసుకొని అల్పాహారం స్వీకరించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు నచ్చిన టిఫిన్లను నాణ్యతతో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని జిల్లాలో ఉన్న 549 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభిస్తున్నామని, విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడం వల్ల వారి ఎదుగుదలకు దోహదపడడంతో పాటు తరగతి గదిలో విద్యార్థుల ఏకాగ్రత మెరుగవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, అకడమిక్ కో ఆర్డినేటర్ పి.ఎం. షేక్, ప్రధానోపాధ్యా యులు, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక రెవెన్యూ డివిజన్ సాధన కోసం కరపత్రాల పంపిణీ

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 6, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని దుబ్బాక రెవెన్యూ డివిజన్ జేఏసీ ఇంచార్జ్ మాడబోయిన శ్రీకాంత్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం దుబ్బాక రెవెన్యూ డివిజన్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్థానికంగా డివిజన్ స్థాయి అధికారులు ఉండాలని కోరారు దుబ్బాక సర్పంచిగా స్వర్గీయ శ్రీరామ్ వెంకన్న ఉన్నప్పుడు వేగంగా అభివృద్ధి జరిగింది దుబ్బాకలో స్థానిక నాయకులు స్వర్గీయ శ్రీరామ్ వెంకన్న ని ఆదర్శంగా తీసుకుని దుబ్బాక అభివృద్ధి కోసం రెవెన్యూ డివిజన్ మంజూరు కోసం కృషి చేయాలని శ్రీరామ్ వెంకన్న విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది దుబ్బాక పట్టణంలో పలు దుకాణాలలో దుబ్బాక రెవెన్యూ డివిజన్ అవశ్య కథపై కరపత్రాలు పంపిణీ చేశారు అన్ని అర్హతలు ఉన్న నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకను శాసనసభ్యులు రాజేష్ రాజేందర్ సంతోష్ యాదగిరి విష్ణు చంద్రశేఖర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇనస్పెక్టర్ నరేందర్‌తో పాటు ఎస్ ఐ, హొమ్ గార్డు ల మీద చర్యలు

తీవ్ర అస్వస్థతకు గురి అయిన బంజారా హిల్స్ ఇన్స్పెక్టర్ నరేందర్.. రక్తపోటు అధికం కావడంతో ఆస్పత్రికి తరలించిన ఏసీబీ



అధికారులు.. బంజారా హిల్స్ ఏసీబీ కేసు విచారణ. గత శనివారం రాత్రి 12 .30 గంటలనుంచి తెల్లవారు జామున 2.30 దాకా ఏం జరిగింది అనే అంశంపై విచారణ. ఆ మధ్యలో ఏం జరిగింది అనే అంశంపై ఏసీబీ అధికారుల విచారణ.. సీసీ ఫుటేజ్ ల పరిశీలన చేస్తున్న ఏసీబీ. నరేందర్.. ఎస్ ఐ నవీన్ రెడ్డి..హెూం గార్డు హరి ఫోన్లకు వచ్చిన కాల్స్ గురించి ఆరా... తనకు డబ్బుల వ్యవహారంతో సంబంధం లేదని స్టేట్ మెంట్ ఇచ్చిన ఎస్ ఐ నవీన్ రెడ్డి. కనీసం పబ్ లోనికి కూడా వెళ్లలేదని పేర్కొన్నట్లు సమాచారం.

## నిరుపేద విద్యార్థి చదువుకు సహాయం



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్6(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన కూలి పని చేసుకుని జీవిస్తున్న కొత్తూరి శ్రీనివాస్ కుమారుడు యశ్వంత్ వరంగల్ ప్రతిమ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీట్ రావడంతో చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ను సంప్రదించగా పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్తలు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు,ప్రతి సంవత్సరం పదివేల రూపాయల చొప్పున తన చదువు పూర్తి అయ్యేవరకు యాభై వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మాది నిరుపేద కుటుంబం కావడం తో మా కుమారుడి చదువు కు సహాయం అందించిన అల్లం దంపతులకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.



## జనంపల్లి అనిరుద్ రెడ్డి , ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

వాయిస్ టుడే, జడ్చర్ల , బాల్ నగర్ మండల్ మోతి ఘనపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాలానగర్ మండలంలోని మోతీ ఘనపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు నేడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి , సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా ఆయన కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,సాదక్, వంగూరు కృష్ణయ్య,లక్ష్మయ్య,మోసిన్, సంజీవరెడ్డి,యూత్ కాంగ్రెస్ ప్రవీణ్ యాదవ్,శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, గురు రమేష్, మహిళా అధ్యక్షురాలు జంగమ్మ , అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆకారం గ్రామపంచాయతీ వద్ద కేసీఆర్ బతుకమ్మ సందర్భంగా చీరల పంపిణీ

దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 6, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామ పంచాయతీ వద్ద బతుకమ్మ చీరలు మన కేసీఆర్ ప్రతి ఒక్క మహిళకు చీరలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగభూషణం గ్రామ సెక్రటరీ రేఖ ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్ ఎంపిటిసి లక్ష్మీనారాయణ గౌడ్ గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ పాకరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, వివో లీడర్స్ మౌనిక, వార్డు మెంబర్స్, ధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ దసరా పండగలకు కానుకలు అందించిన సర్వ మతాలను గౌరవిస్తున్నారని మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చెప్పడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయ పండగ బతుకమ్మ దసరాను పురస్కరించుకొని దుబ్బాక నియోజకవర్గం లోని శుక్రవారం ఆకారం స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సర్వ మతాల పండగలను ప్రజలు ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ బతుకమ్మ దసరా పండగలకు మన కేసీఆర్ పంపిణీ చేసిన గ్రామ గ్రామానికి చీరలు గ్రామ పెద్దలు ప్రజలందరికీ పంపిణీ చేయడం ఎంతో సంతోషకరం గ్రామ ప్రజలు సంతోషంగా బతుకమ్మ దసరా పండగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నాగభూషణం

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 6, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ ఈ కార్యక్రమంలో మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పాకరాజు గ్రామ ప్రజలకు అన్నదానం వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ ఉప సర్పంచ్ వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు మరియు అర్చనం చేశారు ఫ్రెండ్స్ యూత్ వినాయక అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చి మా వంతు సహాయం సన్నబియ్యము అందజేసిన అన్న దాతలు బిఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ పాకరాజు, పాక కనకరాజు అబ్బర బోయిన లచ్చయ్య



పాక తులసి పాక చంద్రయ్య వంతలకు సంబంధించిన కిరాణా వస్తువులు మా వంతుకు మొత్తం ఖర్చు పెట్టుకుంటామని ముందుకు వచ్చిన రాచకట్ల శ్రీధర్ అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలందరికీ మంచి వంటలు చేసి గ్రామ ప్రజలకు అన్నదానం కార్యక్రమంలో కులమత బేధాలు లేకుండా ఈ ఫ్రెండ్స్ యూత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ చేసిన కౌన్సిలర్ లత శ్రీనివాస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 (వాయిస్ టుడే) కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 36 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పంపరి లత శ్రీనివాస్, రేషన్ షాప్ డీలర్లు రాజ్ కుమార్, వేణులు బతుకమ్మ



చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలకు పండుగ కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం పట్ల మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు చిరుకానుకగా చీరలను అందించి మహిళల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతుందని మహిళలు చీరలు పంపిణీ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని స్పష్టం చేశారు.

## ముస్తాబాద్ మండల కేంద్రంలో టీఎస్ టి డి ఎ. రాష్ట్ర అధ్యక్షులు పింగళి సంపత్ రెడ్డి



ముస్తాబాద్ అక్టోబర్. 05 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు మనసున్న మారాజు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తన సొంత డబ్బులతో ఆటో డ్రైవర్లకు 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కార్డులు అందజేయడం జరిగింది అన్నారు మరియు ఆటో యూనియన్ అధ్యక్షులు ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తూ ప్రజల క్షేమమే తన ధ్యేయమంటూ ముందుకు వెళు _న్న మహేందర్ రెడ్డి ఆటో డ్రైవర్లు అభినందించారు.

## కానిస్టేబుల్ గా జాబు వచ్చిన సందర్భముగా సన్మానం చేసిన గ్రామస్తులు స్నేహితులు



ముస్తాబాద్ అక్టోబర్ .05 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పోతుగల్ గ్రామంలోనీ నిరుపేద కుటుంబం ఈర్ల చంద్రం-విజయల కుమారుడు భానుప్రసాద్ కష్టపడి చదివి కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాడు.అతని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీవాణి పబ్లిక్ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి ఉద్యోగాన్ని పొందిన సందర్భంగా పాఠశాల కరస్పాండేంట్ పెద్దిగారి శ్రీనివాస్ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందిచారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని యువత ప్రభుత్వ పోటి పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ రంగాల్లో యువత ముందుండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాదర్,గీస శంకర్,గోద శ్రీనువాస్,రాయమల్లయ్య, నర్సయ్య,చీకోటి మహేశ్, రాకేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ కంటారెడ్డి



కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న రాజీనామాల పర్వం. మైనంపల్లి చేరిక తో కాంగ్రెస్ ను విడుతున్న డీసీసీ అధ్యక్షులు. ఇప్పటికే మల్కాజిగిరి డిసిసి అధ్యక్షుడు ఆ పార్టీని విడి బీఆర్ఎస్‌లో చేరగా, మెదక్ అధ్యక్షుడు చేరారు.

# అభివృద్ధి, ఆహ్లాదం, ఆధ్యాత్మికం కలిసి ఉన్నదే కరీంనగర్



కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే)అభివృద్ధి..ఆహ్లాదం..ఆధ్యాత్మికం కలిసి ఉన్నదే కరీంనగర్ అని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం నగరంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. 25వ డివిజన్ కిసాన్ నగర్ చేరుకుని స్థానిక కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్ తో కలిసి అరుంధతి నగర్ ఎల్లమ్మ టెంపుల్ సమీపంలో కోటి 25 లక్షల సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గృహ లక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. లక్ష్మీ గణపతి కాలనీ రోడ్ నెంబర్ 1 వద్ద సీఎం హామీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. అనంతరం 26వ డివిజన్ కు చేరుకున్న మంత్రి గంగుల స్థానిక కార్పొరేటర్ నక్క పద్మ క్రిష్ణతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 24వ డివిజన్ శివాజీ నగర్ పాల డెయిరీ సమీపంలో స్థానిక కార్పొరేటర్ కుర్ర తిరుపతితో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. 23వ డివిజన్ సుభాష్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశంతో కలిసి హెల్త్ సెంటర్ సమీపంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 33వ డివిజన్ భగత్ నగర్ లో మేయర్ సునీల్ రావుతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో సుమారు 7 కోట్లతో చేపట్టిన మౌళిక వసతులను ప్రారంభించారు. అనంతరం అదే డివిజన్లో చైతన్య యూత్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ..2009, 2014, 2018 ఎన్నికల్లో ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టిన మీ రుణం తీర్చుకోలేనిదన్నారు. స్వయం పాలనలో కరీంనగర్ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వేలకోట్ల రూపాయలు విడుదల చేస్తున్నారన్నారు. పచ్చని తెలంగాణను దోచుకునేందుకు ఢిల్లీ పాలకులు మళ్లీ హైదరాబాద్లో పాగా వేస్తున్నారని అన్నారు. తెలంగాణను తిరిగి ఆంధ్రాలో కలిపేందుకు బీజేపీ ముసుగులో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ముసుగులో కేవీపీ..షర్మిలలు తెలంగాణలోకి వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారంతా మన కేసీఆర్ ను ఓడగొట్టి తెలంగాణను మళ్లీ దోచుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం

## లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్6(వాయిస్ టుడే) పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచి జీవో యాభై ఎనిమిది ప్రకారం ఉచిత పట్టాల పంపిణీ చేపడుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం యాభై ఎనిమిది జీవో కింద ఆరవై ఒకటి మంది లబ్ధిదారులకు ఉచిత ఇంటి పట్టాల పంపిణీ చేపట్టింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు నిత్యం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు దళిత బంధు బీసీ బందు మైనార్టీ బందుల అన్ని వర్గాలను ఆదుకుంటూ ముందుకు పోతున్నారని ప్రభుత్వ స్థలాలలో గృహాలు నిర్మించుకున్న నీరు పేదలకు పట్టాలను అందించే బహత్ర కార్యక్రమాన్ని చేపడుతూ పాలన సాగిస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలను కల్పిస్తూ రహదారుల నిర్మాణాన్ని చేపడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ప్రతి నిరుపేద ఆనందంగా జీవించేలా పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు అనంతరం లబ్ధిదారులకు పట్టా కాగితాలను అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు ఆర్డీవో మధుమోహన్ ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ కౌన్సిలర్లు మమత సంపత్ పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి కూకట్ల గోపి చింతల సునీత రాజు గొట్టం లక్ష్మి మల్లయ్య అనుమల అరుణ బాబురావు రేవెల్లి తిరుపతి గుర్రాల శ్రీనివాస్ పార్టీ మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు నాయకులు తిప్పారపు దయాకర్ తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ పాడి

హుజురాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈరోజు సీఎం కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి.కౌశిక్ రెడ్డి ,మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ.శ్రీనివాస్ ,ఎంపిపి రాణిసురేందర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ రాధిక శ్రీనివాస్. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు,డిపివో ,ఎమ్మార్వో ,ఎంఈఓ ,కమిషనర్ ,ఎంపిడిఓ ,ఎంపిఓ , మరియు ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**మద్యం సేవించి వాహనాలు నడిపితే**
**జరిమాన, జైలు తప్పదు :జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

వేములవాడ, అక్టోబర్ 6 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి ఒక రోజు జైలు శిక్ష 1000 రూపాయల చొప్పున జరిమానా విధించిన కోర్టు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది చనిపోయి వారివారి కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ముప్పని, రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని అన్నారు. జిల్లా పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతు పట్టిపడితే జైలు శిక్ష జరిమానా తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు.తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుంన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తులకు తాగి వాహనాలు నడిపడం వల్ల జరిగే అనర్దాల గురించి కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగిందని,అలాగే వారికి ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి ప్రతి పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

కుంభం చిన్న గంగయ్య ,డొక్కా పోచయ్య , జాప మల్లేశం , భూక్యా రమేష్,లింగంపల్లి ఎల్లయ్య, డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు శిక్ష పడిందని తెలిపారు.



## ప్రభుత్వ విప్ రే గా కు మున్నూరు కాపు నాయకులు సన్మానం

అశ్వాపురం అక్టోబర్ 6 (వాయిస్ టుడే). మణుగూరు మండలం తోగ్గుడెం లో సమ్మక్క – సారక్క గుడి వద్ద సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించబోతున్న మున్నూరు కాపు సంఘం భవన్ కు శుక్రవారం ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు . ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ను ని అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘ నాయకులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటిలిజెన్స్ ఏ ఎస్ ఐ కాసరబాధ శ్రీనివాస్, పీ ఏ సీ ఎస్ డైరెక్టర్ కాసరబాద సందీప్, సంతోష్, మామిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సీ సీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ మర్రి మల్లారెడ్డి

అశ్వాపురం అక్టోబర్ 6 (వాయిస్ టుడే) అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట లో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక చొరవ తో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రత్యేక నిధుల నుండి మంజూరు చేసిన 10 లక్ష ల రూపాయాల నిధులలో భాగంగా ఆరు లక్షల ముప్పై వేల రూపాయల తో మొండికుంటలో పంపణ సత్య నారాయణ ఇంటి వద్ద నుండి నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు సర్పంచ్ మర్రి మల్లారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధీర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు



అశ్వాపురం, అక్టోబర్ 6: (వాయిస్ టుడే). భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని చింతిర్యాల కాలనీ గ్రామంలో శుక్రవారం జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి మండల పశువైద్యాధికారిని సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై పశువులకు టీకాలు, దూడలకు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. పశువులను పరీక్షించి కృత్రిమ గర్భధారణ మందులను ప్రవేశింపజేశారు. ఈ కార్యక్రమంలో చింతిర్యాల కాలనీ ఉపసర్పంచ్ వెన్న అశోక్ కుమార్, పశు వైద్య సిబ్బంది అనిత, సత్యనారాయణ, రాజబాబు, గోపాలమిత్ర సూపర్వైజర్ బి లక్ష్మణ్, గోపాలమిత్ర నాగరాజు, వార్డ్ సభ్యులు వల్లెపోగు రాము, గ్రామస్తులు , పాడి రైతులు పాల్గొన్నారు.



## భూమిపూజ చేసిన అనంతరం ప్రజలతో మేయర్ సునీల్ రావు

**అన్ని వర్గాలకు గుర్తింపు:మేయర్ సునీల్ రావు**

కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు తగిన గుర్తింపు లభిస్తుందని నగర ప్రథమ పౌరులు, మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శుక్రవారం నగరంలోని 33వ డివిజన్ లో పర్యటించారు. భగత్ నగర్ అయ్యప్ప దేవాలయ సమీపంలో మహిళా సమైఖ్యా, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల విజయ, మేయర్ సునీల్ రావు లు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. భగత్ నగర్ లోని పెద్దమ్మ దేవాలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు. మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పలు సంఘాల ఆత్మగౌరవ భవనాలు పెద్దఎత్తున నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను గౌరవించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, విద్యాసాగర్, కుంభం అనిల్, హామీద్, సంజీవ్, సంజయ్, జిత్తు, కృష్ణ, కిరణ్, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## దళిత బంధు విషయంలో విస్మరిస్తూ మాల జేఏసీ నిరసన



తెలంగాణ రాష్ట్ర మాల జేఏసీ ఆధ్వర్యంలో దళిత బంధు విషయంలో మాలలకు తీవ్రంగా విస్మరిస్తూ ప్రభుత్వానికి ప్రతిధ్వనిస్తూ మాల జేఏసీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ట్యాంక్ బండ్ దగ్గర చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ జేఏసీ వర్కింగ్ చైర్మన్ కనకరాజు రాష్ట్ర మాల జేఏసీ కో కన్వీనర్ ఎం వినోద్ కుమార్ ఏం ప్రభాకర్ అరుంధతి రేఖ శీతల అనిల్ భారీ ఎత్తున మాల జేఏసీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పోలీసులు నిర్బంధించి ముషీరాబాద్ పిఎస్ కి తరలించారు.

## వివేకానందాలో అవగాహన సదస్సు



కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే) కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్–ఎస్) ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్.గోపికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎన్ఎస్ఎస్ లో చేరడం ద్వారా విద్యార్థులు సేవాభావం, సోదర భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జాతీయత భావాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. రిటైర్డ్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ మాజీ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.మురళి మాట్లాడుతూ..గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఎన్ఎస్ఎస్ ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాపోలు గోపికృష్ణ, కచ్చు సతీష్, ఏసీఓ బి.సంపత్ కుమార్, ఏవో బి.శ్రావణ్ కుమార్, బి.రామేశ్వర రావు, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ పీఆర్ ఓను పరామర్శించిన మంత్రి గంగుల..



కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే)కరీంనగర్ ప్రజల్ని తన సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకునే మంత్రి గంగుల కమలాకర్ మరోసారి తన ప్రేమ గుణాన్ని చాటుకున్నారు. కరీంనగర్ లో తన వ్యక్తిగత కార్యాలయ ప్రజా సంబంధాల అధికారి అనంతుల రమేష్ గాయపడగా బిజీ షెడ్యూల్లో సైతం తన ఇంటికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, పూర్తిగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పీఆర్వో రమేష్ మాట్లాడుతూ..మంత్రికి ప్రజలపై ఉండే ప్రేమను ఆయన వెనకాల ఉండి ప్రతిరోజు చూస్తానని, ఈరోజు స్వయంగా అనుభూతి చెందానన్నారు. గాయం నుంచి త్వరగా కోలుకోవడానికి ఆయన ఓదార్పు ఎంతో స్వాంతన ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో కుటుంబ సభ్యులతో పాటు నగర మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ నగర్ అధ్యక్షులు చల్లా హరిశంకర్, కార్పొరేటర్లు, కుర్ర తిరుపతి, ఎడ్ల సరిత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 7 అక్టోబరు, 2023

# విద్యార్థులకు పోషక విలువలతో కూడిన పౌష్టిక అల్పాహారం

## బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్



వేములవాడ, అక్టోబర్ 6 (వాయిస్ టుడే): వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలోని స్కూల్లో సీఎం బ్రేక్ ఫాస్ట్ విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించిన ఎమ్మెల్యే, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థుల అందరికీ ముఖ్యమంత్రి అల్పాహార కార్యక్రమం ప్రారంభించారని ఈ కార్యక్రమాన్ని వేములవాడ నియోజకవర్గంలో చీర్లవంచ గ్రామంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని తిని కాసేపు ముచ్చటించారు. అల్పాహారాన్ని విద్యార్థులకు వడ్డించారు. రోజుకో పౌష్టికాహారాన్ని ఇవ్వనున్నట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు. అలాగే వచ్చే 26 వ తేదీ నుండి రాష్ట్రంలోని 24 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీరోజు పౌష్టికాహారం అయిన వివిధ రకాలను పిల్లలకు అల్పాహారంగా అందించబోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో విద్యా, వైద్యం రెండు రంగాలలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. విద్యా, వైద్యం వీటిపై చేసేది ఖర్చు కాదు భవిష్యత్తు పై పెట్టె పెట్టుబడి అని అన్నారు. గత మాసంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మొత్తంలో 9 వైద్య కళాశాలను ప్రారంభించారని అన్నారు. ఈ యొక్క పాఠశాలలో చదువుకున్న విద్యార్థులను కూడా వచ్చేకాలంలో మనం డాక్టర్లుగా చూడబోతున్నామని అన్నారు.

ముంపు గ్రామాల ప్రజలకు త్వరలో 14 కోట్ల నష్ట పరిహారం అందనున్నానయని, అలాగే అర్బన్ మండలంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి డబల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని, ముంపు గ్రామాలలో ఉపాధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. మానవ వనరులను ఉపయోగించుకొని, రాష్ట్రం, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. అనంతరం దసరా పండుగ సందర్భంగా లబ్ధిదారులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెలమేడ లక్ష్మీ నరసింహారావు, ఎం.పి.పి బూర వజ్రమ్మ , జెడ్.పి.టి.సి మ్యాకల రవి , సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు , సర్పంచులు, ఎం.పి.టి.సీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొలుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం

బోధన్, (వాయిస్ టుడే) ఎడపల్లి మండల్ తాసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది వడ్ల కొలుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి మరియు వడ్ల యొక్క క్వింటాలుకు 3000 రూపాయలు ప్రభుత్వము మద్దతు ధర ప్రకటించాలి. తమరికి తెలియజేయుట ఏమనగా వర్షాలతో వరి పంట వైరస్తో రైతులకు చాలా నష్టం జరిగింది కేంద్ర ప్రభుత్వం రైతుల కనీసం ఒక క్వింటాలుకు 3000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలి వరి కోతలు మొదలు అయినాయి వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి కొనుగోలు కేంద్రాల్లో తరుగు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలి రైతులు పెట్టిన పెట్టుబడి రాక అనేక అప్పుల ఊబిలో కూర్కుపోతున్నారు దేశం కు అన్నం పెట్టే రైతులు ఆత్మహత్య లు లు కొనసాగుతున్నాయి రైతులకు గ్యారంటీ చట్టం చేయాలి రైతులకు భరోసా కల్పించాలి రైతులకు మద్దతు ధర ఇవ్వాలని కోరుతున్నాం గవర్నమెంట్ కొనుగోలు చేస్తే సంచికి 13 రూపాయలు అమాలి ఇవ్వాలని చెప్పి అడుగుతా ఉన్నారు లారీ కిరాయి కూడా వసూలు చేస్తున్నారు లారీ కిరాయిగూడా ప్రభుత్వమే భరించాలని కోరుతున్నాం .అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం .జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ . ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి కాషా రవి. మండల .నాయకులు శ్రీపతి మల్లేష్ సుదర్శన్. హనుమన్లు .గంగారాం ఎర్రన్న. నారాయణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ క్రికెట్ అకాడమి జిల్లా స్థాయి క్రికెట్ టౌర్నమెంట్



యాదాద్రి భువనగిరి అక్టోబర్ 6 (వాయిస్ టుడే) గోలీ పింగ్గల్ రెడ్డి గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టౌర్నమెంట్ తేదీ 07-10-2023 రోజున చివరి అవకాశం అని గణేష్ క్రికెట్ అకాడమి తెలిపారు ఈనెల 11 నుండి ప్రారంభమయ్యే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును జిల్లా క్రీడాకారులంతా సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు గణేష్ అకాడమిక్ అధ్యక్షులు ఆబోతుల కేతన్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనేవారు ఈనెల 7వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఒక్కో టీం కి ఫీజు 2000 రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. గెలుపొందిన మొదటి బహుమతిగా 50,000 ద్వితీయ బహుమతిగా 25000, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్, మాన్ బెస్ట్ బౌలర్ కు 3000 రూపాయల చొప్పున బహుమతులు ఉంటాయని తెలిపారు, ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు అందరికీ జిపిఆర్ గ్రూప్స్ , సిఆర్ ఇన్ఫ్రా సహకారం తు ఉచితంగా టీ షర్టులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.



## మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభం అయిన బతుకమ్మ చీరల పంపిణీ

జమ్మికుంట (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీలోని పలు వార్డ్ లలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి.రాజేశ్వర్ రావు చేతుల మీదుగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయింది. పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన కార్యక్రమం లో చైర్మన్ మరియు కౌన్సిలర్ లు శ్రీపతి.నరేష్, పొనగంటి.సారంగం మరియు ఇతర బి ఆర్ ఎస్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో మెగా జాబ్ మేళా విజయవంతం

### హర్షం వ్యక్తం చేసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం



గంభీరావుపేట (వాయిస్ టుడే ప్రతినిధి) : గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో శు క్రవారం రోజు "మెగా జాబ్ మేళా " కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ వి.విజయలక్ష్మి తెలిపారు.ఈ జాబ్ మేళాలో మ్యాజిక్ బస్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎ.తిరుపతి మరియు వివిధ కంపెనీల నుండి జెన్ ప్యాక్ కంపెనీ నుండి ఎచ్ఆర్ ఎం.శ్రీదేవి, టెక్ మహీంద్రా కంపెనీ నుండి హెచ్ఆర్ ఎం.నితీష్ గౌడ్, బీపీవో కంపెనీ నుండి హెచ్ఆర్ షేక్ ఇస్మాయిల్, బిజెడ్ ఫిన్సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుండి హెచ్ఆర్ మేనేజర్ ఇశ్రారార్ షేక్ వచ్చి, ఇంటర్వ్యూలు నిర్వహించారని తెలిపారు. దాదాపు 110 మంది నిరుద్యోగులు హాజరైన ఈ జాబ్ మేళాలో జెన్ ప్యాక్ కంపెనీ లో 8 మంది, టెక్ మహీంద్రా కంపెనీ లో 10 మంది, బీపీవో కంపెనీలో 27 మంది, బిజెడ్ ఫిన్సుర్వ్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో 23 మంది, మొత్తం 68 మంది సెలెక్ట్ అయ్యారని ప్రిన్సిపల్ తెలిపారు. జాబ్ మేళాలో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పిట్ల.దాసు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ బి. శ్రీవల్లి ,సీనియర్ అధ్యాపకులు పి. కృష్ణమూర్తి , టాస్క్ మరియు కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా. శ్రావణ్ కుమార్,శ్రీనివాస్, రాజేష్, శైలజ, శిరీష, ఉమారాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే కుల సంఘాలు బలోపేతం అయ్యాయి

### ప్రజాప్రతినిధులను కలిసి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి చల్మడ లక్ష్మి నరసింహారావు

వేములవాడ, అక్టోబర్ 6 (వాయిస్ టుడే) కులసంఘాల అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని సంగీత నిలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుతో కలసి వివిధ కుల సంఘాల సభ్యులకు స్థల కేటాయింపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రాజేశ్వర్ రావు, ప్రస్తుత ఎమ్మెల్యే రమేష్ బాబుల కృషి ఎంతో ఉందని, మెట్ట ప్రాంతమైన వేములవాడకు ఎత్తిపోతల పథకంతో సాగు నీరు అందించిన గొప్ప చరిత్ర చెన్నమనేని కుటుంబానిదేనని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి అయిన తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రమేష్ బాబుతో కలసి ప్రారంభించిన చల్మెడ విద్యార్థులకు స్వయంగా వడ్డించి, వారితో కలసి తిన్నారు. అనంతరం స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రమేష్ బాబు మాట్లాడుతూ ఇంతటి చక్కటి కార్యక్రమాల్లో చల్మెడ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## నిలకడ వేతనం చెల్లించాలి అని ఆశా వర్కర్ల సమ్మె మరియు ఏం ఆర్ ఓ కి వినతి పత్రం అందజేత



జమ్మికుంట(వాయిస్ టుడే) : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ఆశా వర్కర్లు తమకు ప్రభుత్వం నిలకడ నేతనం చెల్లించాలి అని స్థానిక ఏం ఆర్ ఓ కు వినతి పత్రం అందజేశరు, ప్రభుత్వం తమకు నిలకడ వేతనం వెంటనే అమలు చేయాలి అని అలాగే తమ కుటుంబాలకు ఇన్సూరెన్స్, ఉద్యోగ భీమా కూడా కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏం ఆర్ ఓ కు వినతి పత్రం అందజేశి, తమ డిమాండ్ లో నెరవేరే వరకు నిరవధిక సమ్మెకు పిలుపును ఇస్తున్నట్లు తెలియ జేశారు.

## కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి 18 కోట్ల 40 లక్షలు మంజూరి

### ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 (వాయిస్ టుడే): కామారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి 18 కోట్ల 40 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. పలు దేవాలయాలకు, వివిధ గ్రామాల చర్చిలకు, పలు మసీదుల అభివృద్ధికి, వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు, అభివృద్ధికి, కామారెడ్డి రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి హెచ్ డి ఎఫ్ వైద్య ఆరోగ్య శాఖల, ఎన్ఆర్ఈజీఎస్ శాఖల నుండి నిధులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. వివిధ గ్రామాల సిసి రోడ్డు, సీసి డ్రైన్ నిర్మాణాలకు 18 కోట్ల 40 లక్షలు నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్కపేట రిజర్వాయర్ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

### -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 6 (వాయిస్ టుడే): కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజి - 9 లో భాగంగా నిర్మిస్తున్న మల్కపేట రిజర్వాయర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. త్వరలో ఈ జలాశయంను సిఎం కేసిఆర్ ప్రారంభించే అవకాశం ఉన్న నేపథ్యంలో శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి కొనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించారు.మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకెజి -9 లో భాగంగా నిర్మిస్తున్న మల్కపేట రిజర్వాయర్ పూర్తయిందని, ఇదివరకే ట్రయల్ రన్ లో భాగంగా రెండు పంపులు సక్సెస్ అయ్యాయని తెలిపారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో 60 వేల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందడంతో పాటు 26,150 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కానుందని, వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాలలోని రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.హెలిప్యాడ్ సిద్ధం చేయాలని, కంట్రోల్ రూమ్, పైలాన్ ను ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ప్రాజెక్టు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతకముందు నూతనంగా నిర్మించిన జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సందర్శనలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీఓ మధుసూదన్, డీఎస్పీ నాగేంద్ర చారి, ఎస్డీసీ గంగయ్య, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, డీఈ లు, తదితరులు ఉన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ -గ్రేడ్-2 అభ్యర్థుల కు ప్రావిసనల్ నియామక ఉత్తర్వుల అందచేత



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో 6 (వాయిస్ టుడే): సింగరేణి సంస్థ నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 రాత పరీక్షల్లో అర్హత సాధించిన 177 పోస్టుల భర్తీ కోసం తేదీ 03.10.2023 నుండి అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి ప్రావిసనల్ నియామక ఉత్తర్వులను అందజేసే కార్యక్రమములో భాగముగా ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు జనరల్ మేనేజరు (పర్సనల్) వెల్ఫేర్ %ఁ% ఆర్సి కె. బసవయ్య 22 మంది అభ్యర్థులకు ప్రావిసనల్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజరు (పర్సనల్) వెల్ఫేర్ %ఁ% ఆర్సి కె. బసవయ్య మాట్లాడుతూ మొత్తం 177 పోస్టులకు గాను 03.10.2023 నుండి ఈ రోజు వరకు 135 మంది అభ్యర్థులకు ప్రావిసనల్ నియామక ఉత్తర్వులను అందజేశామని తెలిపారు. మిగిలిన అభ్యర్థులు దృవీకరణ పరిశీలనలో ఉన్నవి అని, సరైన పత్రాలు ఇచ్చినచో (ఎన్ఓసి) కి కూడా ప్రావిసనల్ నియామక ఉత్తర్వులను అందజేస్తామని తెలిపారు.

జూనియర్ అసిస్టెంట్ -గ్రేడ్-2 అభ్యర్థుల ను ఉద్దేశించి సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేస్తూ పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి మెడికల్ పరీక్షలు నిర్వహించిన అనంతరం సింగరేణి 11 ఏరియా లలో ఖాళీలను బట్టి పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజరు (పర్సనల్) వెల్ఫేర్ %ఁ% ఆర్సి కె. బసవయ్య తో పాటు, ఏజిఎం(పర్సనల్) .శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, బి.సుశీల్ కుమార్, కే.శివ కుమార్, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, ఆర్సి పిఏ సిహెచ్. వెంకట రమణ, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ప్రభాకర్, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.